Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375



సంపుటి : 01 సంచిక : 57 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 23-2-2025 పేజీలు : 12 వెల : 2/-


- యధేచ్ఛగా లభ్యమవుతున్న గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు
- యువత, విద్యార్థులే లక్ష్యంగా గంజాయి ముఠాల విక్రయం
- బానిసలుగా మారుతూ..
- జీవితాన్ని అంధకారంగా మార్చుకుంటున్న స్టూడెంట్స్

మత్తుకు యువత చిత్తు.. శివారు ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు రాజ్యమేలుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభ్యమవుతు న్నాయి. దీంతో శివారు ప్రాంతాలు, యువత, విద్యార్థులు వాటిని తీసుకుంటూ మత్తుకు చిత్తవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. శివారు ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు రాజ్యమేలుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభ్యమవుతు న్నాయి. దీంతో శివారు ప్రాంతాలు, రంగారెడ్డి జిల్లాలోని యువత, విద్యార్థులు వాటిని తీసుకుంటూ మత్తుకు చిత్తవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మత్తులో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొన్నది.ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, ఘట్‌కేసర్ వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఫామ్‌హౌస్‌లు వెలిశాయి. అక్కడ రాత్రివేళల్లో పుట్టినరోజు వేడుకలు, ఇతర ఫంక్షన్లు జరుగుతుంటాయి. వాటిలో డ్రగ్స్, గంజాయి, హుక్కా వంటి వాటిని వాడుతున్నట్లు సమాచారం. అలాగే, శివారు ప్రాంతాలు ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతున్నాయి.

2

# మత్తుకు యువత చిత్తు..





- సరదాగా మొదలుపెడితే అంతే సంగతి – బానిసలుగా మారుతున్న యువత

## దేశవ్యాప్తంగా కులగణన చేయడమే రాహుల్ లక్ష్యం.. సీఎం రేవంత్

- తొలి అడుగుగా తెలంగాణ నుంచే ప్రారంభించాం
- ఆ ఘనత నాకు దక్కడం అదృష్టం
- మా బిసి లెక్కలన్నీ పకా
- కెసిఆర్ వి అన్ని దొంగ లెక్కలే
- రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్, బిజెపిల విమర్శలు
- బిసి నేతల సమావేశంలో రేవంత్ రెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్ : కులగణన విషయంలో ఎంతో మంది రాష్ట్రానికి సీఎంలుగా పనిచేసినా ఎవరికీ రాని అవకాశం తనకు వచ్చిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ మోడల్‌ను దేశం మొత్తం అమలు చేయాలనే కార్యాచరణను రాహుల్ గాంధీ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రజాభవన్ లో ఇవాళ జరిగిన బిసి నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%“% అందుకే బీజేపీ నేతలు కులగణనను తప్పుబడుతున్నారన్నారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీసీలదేనని.. అంతా తానే చూసుకుంటానని అనుకోవడం సరికాదని తెలిపారు.ఎన్నో జాగ్రత్తలు తీసుకుని శాస్త్రీయంగా కులగణ సర్వే నిర్వహించామని లెక్కలు తప్పు అని కొందరు విమర్శిస్తున్నారని.. ఎక్కడ తప్పు ఉందో బీఆర్ఎస్, బీజేపీ నేతలు చెప్పాలని సవాల్ విసిరారు. న్యాయపరంగా ఇబ్బందులు రావొద్దనే రెండోసారి కులగణన సర్వేకు అవకాశం కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్వాతంత్రం వచ్చాక ఇప్పటి వరకు బీసీల లెక్కలు ఎవరూ తీయలేదని గుర్తు చేశారు రేవంత్. రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాలు డిమాండ్ చేయకముందే రాహుల్ హామీ ఇచ్చారని

మిగతా 2లో





## ఎంఎల్‌సి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు: మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ : ఎంఎల్‌సి ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి బిఆర్ఎస్, బిజెపి క్రాస్ ఓటింగ్ చేయడానికి కుట్రలు పన్నుతున్నారని అటవి, దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శక్తి గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని గత ఎంపి ఎన్నికలలో సైతం కమలం అభ్యర్థి రఘునందన్‌రావును బిఆర్ఎస్ వాళ్లు గెలిపించారన్నారు. బిఆర్ఎస్ నుండి ఏ ఒక్క అభ్యర్థిని కూడా ప్రస్తుత ఎంఎల్‌సి బరిలో నిలబెట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ నిరంతరం కాంగ్రెస్‌ను

మిగతా 2లో




## హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం : కిషన్ రెడ్డి

హైదరాబాద్: ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కనీసం ఇప్పటివరకు కార్యాచరణ కూడా చేపట్టలేదని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ నెల 27న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి మాత్రమే అన్ని స్థానాల్లో పోటీ చేస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసేలా

మిగతా 2లో

## ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది



నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, దోమలపెంట వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బిసి) టన్నెల్ నిర్మాణంలో శనివారం ఉదయం అపశృతి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఉదయం 50 మంది కార్మికులు ప్రాజెక్టు ఇంజనీర్లు ఫీల్డ్ ఇంజినీర్లు 14 కిలోమీటర్ల దూరంలోని సొరంగంలోకి బోరింగ్ టన్నెల్ పనుల నిమిత్తం వెళ్లారు. ఉదయం 8 గంటల 30 నిమిషాలకు వెళ్లిన కార్మికులు, ఇంజినీర్లు టన్నెల్ బోరింగ్ మిషన్‌ను స్టార్ట్ చేసి పనికి ఉపక్రమించిన కొద్ది సేపటికే టిబిఎం మిషన్ వెనకాల సిఫేస్ వాటర్ కారణంగా మట్టి పిల్లలు జారుతున్న విషయాన్ని టిబిఎం మెషీన్ టెక్నికల్ ఇంజనీర్, ఆపరేటర్లు గుర్తించారు. వెంటనే వెనకాల ఉన్న కార్మికులు ఇతర సిబ్బందిని హెచ్చరించడంతో వారు పరుగులు పెట్టారు. కొద్దిసేపటికే సుమారు తొమ్మిది మీటర్ల మేర సొరంగం కూలిపోవడంతో టన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద పనిచేస్తున్న ఎనిమిది మంది

మిగతా 2లో


## కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే ఉద్యోగం పోతుందని రేవంత్ రెడ్డికి భయం: కేటీఆర్

2లో



## కెటిఆర్.. నోరు హద్దులో ఉంచి మాట్లాడు : మంత్రి బండి సంజయ్

2లో



## పసుపు బోర్డుకు చట్టబద్ధత లేదు



- ఎంఎల్‌సి కవిత

2లో

# మత్తుకు యువత చిత్తు..

ఇబ్రహీంపట్నం, మొయినాబాద్, ఘట్‌కేసర్ ఆదిబట్ల, మంగల్‌పల్లి, బొంగుళూరు, తుర్కయాంజాల్ తదితర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఇంజినీరింగ్‌తోపాటు వివిధ కోర్సుల కళాశాలలు.. వందలాది ప్రైవేట్ హాస్టళ్లున్నాయి.పలు దేశాలకు చెందిన యువతీయువకులు వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్నారు. కళాశాలల విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని కొంతమంది పెద్ద ఎత్తున గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను విక్రయిస్తూ వారిని డ్రగ్స్‌కు బానిసలుగా మార్చుతున్నారనే ఆరోపణలున్నాయి.

నగరంలో ఉన్న మైనర్లు మత్తులో తూగుతున్నారు, విచ్చలవిడిగా మద్యం, డ్రగ్స్ లభిస్తుండడంతో వాటిని కొనుగోలు చేసి భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో సిగరేట్లు, మద్యం లభిస్తుండడంతో వాటిని కొనుగోలు చేస్తున్నారు. మైనర్లకు మద్యం, సిగరేట్లు విక్రయించవద్దని అధికారులు హెచ్చరిస్తున్నా కూడా డబ్బుల సంపాదనే ధ్యేయంగా ఉన్న వ్యాపారులు వాటిని పట్టించుకోవడంలేదు. మైనర్లకు మద్యం, సిగరేట్లు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. మైనర్లకు సిగరేట్లు విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. యూసుఫ్‌గూడలో ఇద్దరు కిరాణా వ్యాపారులు మైనర్లకు సిగరేట్లను విక్రయిస్తున్నారు. ఈ తతంగం గతకొంత కాలం నుంచి కొనసాగుతోంది. ఇవేకాకుండా చాలామంది నగరంలో మైనర్లకు ఈ సిగరేట్లను కూడా విక్రయిస్తున్నారు. ఇందులో వివిధ రకాల ఫ్లేవర్లు ఉండడంతో వాటిని మైనర్లు సులభంగా కొనుగోలు చేసి వాడుతున్నారు. ఈ సిగరేట్లలో మత్తుకు సంబంధించిన ఫ్లేవర్లు ఉంటున్నాయి. వాటిని చాలామంది యథేచ్ఛగా విక్రయిస్తున్నారు, వ్యాపారులు ఢిల్లీ నుంచి ఈ సిగరేట్లను కొనుగోలు చేసి నగరానికి తీసుకుని వచ్చి మైనర్లకు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా విక్రయిస్తున్నారు. సిగరేట్లు ఏవైనా తాగే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది, క్యాన్సర్ తదితర ప్రాణాంతక వ్యాధుల బారినపడే అవకాశం ఉంది. అలాగే నగరంలోని పలు ప్రాంతాల్లోని వైన్స్ షాపుల్లో కూడా మైనర్లకు మద్యం విక్రయిస్తున్నారు. మైనర్లు మద్యానికి దూరంగా ఉండాలని వారికి మద్యం విక్రయం నిషేధించారు.

దానికి సంబంధించిన బ్యానర్‌ను ప్రతి వైన్స్ షాపు వద్ద ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. వైన్స్ వద్ద బ్యానర్లను ఏర్పాటు చేసినా కూడా మద్యం వాపారులు వారికి విక్రయిస్తున్నారు. దీంతో మైనర్లు మద్యం తాగి ఊగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో మైనర్లు వైట్‌నర్‌ను కూడా మత్తు కోసం వాడుతున్నారు. దీనిని బుక్‌స్టాల్స్‌లో సులభంగా విక్రయిస్తుండడంతో వాటిని కొనుగోలు చేసి మత్తుకు బానిసలుగా మారుతున్నారు. వీటిపై కూడా పోలీసులు నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు.

గంజాయి లభ్యత, విక్రయాలు, వినియోగం ఇప్పుడు మామూలు విషయం అయిపోయింది. బహిరంగ మార్కెట్‌లో లభించే సామాన్య మత్తుపదార్థంగా గంజాయి మారిపోయింది. కొన్నిచోట్ల శివారు ప్రాంతాలు, మరికొన్ని చోట్ల ఇళ్లు, దుకాణాలు సైతం గంజాయి హాట్‌స్పాట్లుగా మారాయి. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నిత్యం 10 నుంచి 50 కిలోల వరకు పట్టుబడుతున్న గంజాయిని సీజ్ చేయడం, నిందితులపై కేసులు నమోదు చేయడం వరకూ బాగానే ఉన్నా, క్షేత్రస్థాయిలో వినియోగదారుల సంఖ్య నానాటికీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

బానిసవుతున్న యువత: చౌకగా లభించడంతో పాటు గంజాయి తీసుకున్న విషయం చుట్టుపక్కల వారు గుర్తించలేకపోవడం ప్రధాన కారణం. అంతే కాకుండా మద్యం కంటే సులువుగా తక్కువ సమయంలోనే మత్తు ఆస్వాధించే అవకాశం ఉండటంతో గంజాయికి యువత ఆకర్షితులవుతున్నారు. సరదాగా అలవాటు చేసుకుని అతితక్కువ సమయంలోనే బానిసలుగా మారుతున్నారు.మానసిక వైఖరిలో విపరీత మార్పులు: గతంలో గంజాయి వినియోగించిన వారి ప్రవర్తనలో స్వల్ప మార్పులు కనిపించగా, ఇప్పుడు భారీస్థాయిలో చూస్తున్నాము. గంజాయిని మరింతగా ఆస్వాదించాలనే తాపత్రయంతో మోతాదుకు మించి పీలుస్తూ గొడవలు, ఘర్షణలకు దిగుతున్నారు. ప్రధానంగా మానసికంగా వికార స్వభావం ప్రదర్శిస్తూ ఎదుటి వ్యక్తి ఊహించని విధంగా దాడులకు పాల్పడుతున్నారు.

జోరుగా రిటైల్, హోల్‌సేల్ వ్యాపారం: తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో గంజాయి వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. విశాఖ, పాడేరు ప్రాంతాల్లో కిలో 2 నుంచి 3 వేల రూపాయలకు కొనుగోలు చేశాక, తిరుపతికి చేర్చేందుకు 10 వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రిటైల్ వ్యాపారులు గ్రాముల్లోకి తీసుకొచ్చి 10 గ్రాముల గంజాయి 500 రూపాయల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

కిటకిటలాడుతున్న డీ-అడిక్షన్ సెంటర్లు: పోలీసులు సమాచారంతో పాటు, అలవాట్లలో మార్పులతో గంజాయి బానిసలైన యువతను తల్లిదండ్రులు గుర్తించగలుగుతున్నారు. దీంతో ప్రైవేటు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని డీ-అడిక్షన్ సెంటర్లు కిటకిటలాడుతున్నాయి. బహిరంగంగా, రహస్యంగా ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న వారి సంఖ్య వేయికిపైగానే ఉన్నట్లు తెలుస్తోంది.

పోలీసులు గంజాయి పట్టివేతతోపాటు క్షేత్రస్థాయిలో విక్రయాలు, నియంత్రణపైనా దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉంది. కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయడం. బాధితులను ఎప్పటికప్పుడు గుర్తించి కౌన్సెలింగ్ కేంద్రాలకు తరలించడం. హోల్‌సేల్, రిటైల్ సరఫరాదారులపై నిఘా ఉంచాలి. కఠిన శిక్షలు పడేలా చూడాలి.

# హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం:కిషన్ రెడ్డి

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని కోరారు. సిఎం రేవంత్ రెడ్డి నారాయణపేటలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సిఎం మాటలు కోటలు దాటుతున్నాయని, ప్రకటనలు, మొదటి పేజీలో ఉన్న పథకాలు మాత్రం అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కార్యాచరణ రూపొందించాలని, ఆ తరువాత చర్చకు రావాలని ప్రతి సవాల్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నాలుగు వందల రోజులు దాటినా ఏమీ చేయలేదన్నారు. ఇక బిఆర్ఎస్ పాలనపై విసుగెత్తిన ప్రజలకు మార్పు తెస్తాను అని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విస్మరించిందని అన్నారు. ప్రభుత్వ తీరుపై మేధావులు సైతం విసుగెత్తారని, ఎంఎల్‌ఎసి ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తీర్పు వస్తుందని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రగతి వేగంగా సాగుతోందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తెలంగాణలో నెలకొన్న సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తోందని పేర్కొన్నారు.ఎంతో ఆశతో గెలిపించిన ప్రజలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ఇందూర్ ప్రజల మూడు దశాబ్దాల పసుపు బోర్డు కలను నెరవేర్చిన ఘనత కేంద్రర ప్రభుత్వానిదని పేర్కొన్నారు. బోర్డును సాధించడంలో స్థానిక ఎంపి అర్వింద్ కృషి ఎంతో ఉందన్నారు. రానున్న రోజుల్లో పసుపు రైతులకు మేలు చేసే కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. బిసి కులగణనకు తమ పార్టీ అనుకూలమని, కానీ ముస్లింలను బిసిలలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనిపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది

చిక్కుకున్నారు. ఆ సమయంలో మట్టిపెళ్లలు ఊడిపడడం, దుమ్ము, ధూళితో సొరంగ మార్గం అంతా కార్మికులు, సిబ్బంది హా..హా..కారాలతో మిన్నంటింది. ఎలాగోలా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని 42 మంది కార్మికులు ప్రాణాలతో బయటపడ్డారు. సొరంగ మార్గంలో చిక్కుకున్న 8 మంది పరిస్థితి పైనే సర్వత్రా ఆందోళన నెలకొంది.

**సొరంగంలో చిక్కుకున్న వారు వీరే ..**

టన్నెల్ బోరింగ్ సమయంలో చిక్కుకున్న వారిలో జయప్రకాష్ అసోసియేట్ కంపెనీకి చెందిన ప్రాజెక్టు ఇజినీర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బంగర్‌మావు గ్రామానికి చెందిన మనోజ్ కుమార్, ఫర్మన్ల్ మోహన్పూర్ మాటి గ్రామానికి చెందిన ఫీల్డ్ ఇంజనీర్ శ్రీనివాస్, జారండ్ రాష్ట్రానికి చెందిన కార్మికులు మేఘక్సెన్, అనూజ్ సాహు, సంతోష్ సాహు, రాబిన్స్ కంపెనికి చెందిన జనరల్ ఆపరేటర్ జమ్మూ కాశ్మీర్ వాసి సన్నీ సింగ్, అదే కంపెనీకి చెందిన పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ అనే ఆపరేటర్ కూడా సొరంగంలో చిక్కుకున్న వారిలో ఉన్నారు.

**ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతో రెస్క్యూ ఆపరేషన్**

జాతీయ ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ (ఎన్‌డిఆర్ఎఫ్) బృందాలతో సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. శనివారం సాయంత్రం నాటికి రెండు బృందాలతో రెస్క్యూట టీం సభ్యులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. శనివారం రాత్రికి మరో 150 మందితో కూడిన బృందం ఘటనా స్థలానికి చేరుకుంటుందని అధికారులు, మంత్రులు తెలిపారు. సంఘటనా స్థలానికి అధునాతన అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచారు.

**ఎస్ఎల్‌బిసి ఘటన దురదృష్టకరం:**
**మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌లో జరిగిన ఘటన దురదృష్టకరమని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అన్నారు. సొరంగంలో ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు దోమలపెంట వద్దకు చేరుకున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఎస్ఎల్‌బిసి పనులు జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల కలెక్టర్‌లు వివిధ శాఖల అధికారులు, టన్నెల్ బోరింగ్ పనులు చేపడుతున్న రాబిన్ ఇండియా, జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిదులు, ఇంజనీర్లతో సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. రెస్క్యూ ఆపరేషన్ వెంటనే చేపట్టే విధంగా అధికారులతో కలిసి దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ..ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ఈ తరహా సంఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బిసి టన్నెల్ తవ్వకాలలో ప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకున్నారు. సంఘటన స్థలిని పరిశీలించడంతో పాటు లోపల చిక్కుకున్న వారిని కాపాడడం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకుగాను దోమలపెంటలోని జెపి గెస్ట్ హౌస్‌లో సహచర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి అగ్నిమాపక, రిస్క్యూ టీం డిజి నారాయణ రావు, ఐజి సత్యనారాయణ నాగర్‌కర్నూల్ కలెక్టర్‌తో పాటు రాబిన్ సంస్థకు చెందిన లెన్ మైనార్టీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సొరంగంలో చిక్కుకున్న మిగిలిన 8 మందిని సురక్షితంగా కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డి పనిచేస్తోందన్నారు.అందుకోసం ఇప్పటికే సింగరేణికి చెందిన రెస్క్యూ టీంలు రంగంలోకి దిగాయని, ఆర్మీకి చెందిన రెస్క్యూ టీంలతో తాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడామని, ఈ రాత్రి వరకు ఆ టీం ఇక్కడికి చేరుకుంటుందని వెల్లడించారు. అంతేకాకుండా టన్నెల వద్ద ప్రమాదాలు సంభవించినప్పుడు రంగంలోకి దిగి కాపాడే టీంలతో కూడా మాట్లాడినట్లు తెలిపారు.

ఈమధ్యకాలంలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ తరహా సంఘటన చోటుచేసుకున్నప్పుడు రంగంలోకి దిగి ప్రాణాప్రాయం లేకుండా కాపాడిన టీంను కూడా రంగంలోకి దింపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిలతో పాటు ఉన్నత స్థాయి ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ సమష్టి నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. అగ్నిమాపక డిజి నారాయణ రావు ఆధ్వర్యంలో రెస్క్యూ టీం పనిచేస్తుండగా ఐజి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బృందాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే వైద్య బృందం అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచామన్నారు.నీటి పారుదల శాఖాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారికి కాపాడేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కాగా, వెంటిలేషన్‌కు ఇబ్బంది లేదన్నారు. టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్నదని అన్నారు.లోపల చిక్కుకున్న ఆ 8 మందిని సురక్షితంగా కాపడడమే ప్రభుత్వం ముందున్న సవాల్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న ఆ 8 మందిలో ప్రాజెక్టు ఇంజినీర్, సైట్ ఇంజనీర్‌తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు నలుగురు వర్కర్లు ఉన్నారని వివరించారు. వారి వివరాలను ఆయన మీడియాకు అందించారు. మనోజ్ కుమార్ (పిఈ) ఉత్తరప్రదేశ్, శ్రీనివాస్ (ఎఫ్ఈ) ఉత్తరప్రదేశ్, సందీప్ సాహు (కార్మికుడు) జారండ్, జటాక్స్ (కార్మికుడు) జారండ్, సంతోష్ సాహు (కార్మికుడు) జారండ్, అనూజ్ సాహు (కార్మికుడు) జారండ్, సన్నీ సింగ్ (కార్మికుడు) జమ్మూ కాశ్మీర్, సన్నీ సింగ్ (కార్మికుడు) పంజాబ్ టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సి నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం.. అకస్మాత్తుగా లోపటికి నీరు, మట్టి 8 కిలోమీటర్ల మేర రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని భావించాల్సి ఉందన్నారు. రోజు వారీగా పని మొదలు పెట్టినట్లే ఈ ఉదయం 8 గంటలకు పని మొదలు పెట్టిన 30 నిమిషాలలోపే ఈ సంఘటన ఉత్పన్నమవడంతో వెంటనే నిర్వాహకులు పనిని నిలిపివేసి బయటకు రావడంతో పాటు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకువచ్చారన్నారు. ఏదైతే టన్నెల్ బోరు మిషన్ టన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు, మట్టి చేరుతుండడంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వారు వెనుక భాగంలో ఉన్న వారు బయటికి రాగలిగారని మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.

## రోజూ కాసేపు మీకిష్టమైన సంగీతం వినండి.. ఏం జరుగుతుందో తెలుసా..?

ప్రస్తుతం చాలా మంది అధికంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. పని విషయంలో కలిగే ఒత్తిడితోపాటు ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యల కారణంగా కూడా చాలా మంది ఆందోళన చెందుతూ మానసిక సమస్యల బారిన పడుతున్నారు. ఒత్తిడి అనేది ఎంత అధికంగా ఉంటుంది అంటే.. దీని కారణంగా చాలా మంది చిన్న వయస్సులోనే గుండె పోటుతో మరణిస్తున్నారు. ఇలాంటి సంఘటనలను ప్రస్తుతం మనం అనేకం చూస్తున్నాం. అందుకనే వైద్యులు సైతం ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచనలు చేస్తుంటారు. అయితే ఒత్తిడిని తగ్గించుకునేందుకు చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ ఈ సమస్య నుంచి బయట పడేందుకు సంగీతం వినడం చక్కగా ఉపయోగపడుతుందని పరిశోధకులు అంటున్నారు.

**గుండె జబ్బులు రావు..** రోజూ తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న వారు కాసేపు తమకు ఇష్టమైన సంగీతం వినాలని పరిశోధకులు సూచిస్తున్నారు. సంగీతం వినడం వల్ల శరీరం యాక్టివ్‌గా మారుతుంది. మూడ్ మారి హ్యాపీగా ఉంటారని చెబుతున్నారు. సంగీతం వినడం వల్ల ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి.

**సంతోషంగా ఉంటారు..**మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్న ప్రకారం.. రోజూ కాసేపు ప్రశాంతమైన సంగీతాన్ని తక్కువ సౌండ్‌తో వినడం వల్ల గుండె కొట్టుకునే వేగం తగ్గి ఒత్తిడి నుంచి బయట పడతారు.

**డిప్రెషన్‌లోకి వెళ్లరు..** రోజూ కాసేపు ఇష్టమైన సంగీతం వింటే ఒత్తిడి క్రమంగా తగ్గడంతోపాటు డిప్రెషన్‌లోకి వెళ్లే అవకాశాలు కూడా తగ్గుతాయి. సాధారణంగా చాలా మందికి ఒత్తిడి అధికంగా ఉంటుంది. దీన్ని నిర్వహించలేకపోతే దీర్ఘకాలంలో అది డిప్రెషన్‌కు దారి తీస్తుంది. దీంతో ఆత్మహత్య చేసుకోవాలనుకునే ఆలోచనలు పెరుగుతాయి.

# కెటిఆర్.. నోరు హద్దులో ఉంచి మాట్లాడు:మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని, వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. శనివారం కరీంనగర్‌లో జరిగిన పార్టీ శ్రేణుల సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కెటిఆర్‌కు పనీపాట లేదు..ప్రజలెవరూ దేకడం లేదు, ఎంఎల్‌సి అభ్యర్థులే దొరకక ఎన్నికల బరి నుండి పారిపోయినోడు, కాంగ్రెస్‌కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే' అని ఆరోపించారు. 'కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, మీ బామ్మర్ది ఫాంహౌస్‌లో డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా మిమ్ముల్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు' అని ప్రశ్నించారు. అంటే నిజమైన కెఆర్ బ్రదర్స్ (కెటిఆర్, రేవంత్ రెడ్డి) మీరే.. నీ దొంగ నాటకాలు బంద్ చెయ్, నీది బిచ్చపు బతుకు.. ఇంకా నీ అహంకారం పోలే' అని మండిపడ్డారు.

'నీ బతుకంతా నా దగ్గర ఉంది, పర్సనల్ గా పోవద్దని నేను ఆగుతున్నా, సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా, నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు' అని ధ్వజమెత్తారు. 'కెసిఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు' అని వ్యాఖ్యానించారు. 'నువ్వు అవినీతి పరుడివే, రేవంత్ రెడ్డి అవినీతి పరుడే, కాంగ్రెస్‌పై కొట్లాడేది బిజెపి మాత్రమే' అని అన్నారు. 'కాంగ్రెస్‌కు మీ పార్టీ ఎటిఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు' అని హెచ్చరించారు.

**రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నా..**

'అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నాం, డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా' అని అన్నారు. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపైన, 10 ఏళ్ల కెసిఆర్ పాలనపైన, మోదీ పాలనపై ఎవరేం చేశారో? లెక్కలతో వివరించేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం అన్నారు. సిఎంకు దమ్ముంటే చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

**బిజెపి అంటేనే బిసిల పార్టీ..**

%తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. బిసి జాబితాలో ముస్లింలను చేర్చి బిసిలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ . ..ఇయాళ బిసి జపం చేయడం సిగ్గుచేటన్నారు. బీసీ జపం చేస్తున్న ఆ పార్టీని చూస్తే నవ్వొస్తోందన్నారు.

**ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.వేల కోట్ల దోపిడీ**

ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు రూ.లక్ష నుండి 10 లక్షల దాకా వసూలు చేయబోతున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై, 6 గ్యారంటీలపై తమ పార్టీ నిలదీస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ పేరుతో వేల కోట్ల దోపిడీకి సిద్ధమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 25 లక్షల 53 వేల 786 దరఖాస్తులు వస్తే.. మొత్తంగా రూ.50 వేల కోట్ల జమ చేయాలని సిద్ధమయ్యారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారని, ఆ మాటకు కట్టుబడాల్సిందేనని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో ఎంఎల్ఎలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎంఎల్‌ఎసి అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎంఎల్ఎ బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్ఎల్‌బిసి పనుల్లో పైకప్పు కూలిన దుర్ఘటన పట్ల కేంద్ర మంత్రి బండి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన సాయం అందించాలని కోరారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశవ్యాప్తంగా కులగణన చేయడమే రాహుల్ లక్ష్యం.. సీఎం రేవంత్

తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు సీఎంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసానికి తాను పూనుకున్నట్లుగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకలజనుల సర్వే పేరుతో కేసీఆర్ కాకి లెక్కలు చెప్పారని ఆ సర్వేలో తప్పులు ఉన్నాయి కాబట్టే లెక్కలు అధికారికంగా బయట పెట్టలేదని అన్నారు. 150ఇళ్లను క్లస్టర్‌గా తీసుకుని అత్యంత పకడ్బందీగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా సర్వే చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో తప్పులు ఎక్కడ ఉన్నాయో చూపించాలని సవాల్ విసిరారు. గణాంకాలు మా ఇష్టపూర్వకంగా తాము రాయలేదని.. ఇంటి యజమాని స్వయంగా చెప్పిన లెక్కలే మా సర్వేలో ఉన్నాయని స్పష్టం చేశారు. తమ లెక్కలను తప్పని చెప్పే వాళ్లు ఎక్కడైనా వెరిఫై చేసుకోవచ్చని అన్నారు. పారదర్శకంగా సర్వే చేస్తే విపక్షాలు తప్పని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కామెంట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు వివరాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓసీల సంఖ్యను కేసీఆర్ తన సకలజనుల సర్వేలో 21శాతంగా చూపించారని వాస్తవానికి తాము చేపట్టిన సమగ్ర సర్వేలో వారు 17శాతమే ఉన్నట్లుగా తేలిందన్నారు. ఇక్కడే తప్పు ఎవరు చేశారో తేటతెల్లం అవుతోందని సెటైర్లు వేశారు. గుజరాత్ లో ముస్లింలను బిసిలలో మోడీ కలిపారని అంటూ తమ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లింలను బీసీల్లో కలిపితే బండి సంజయ్ ఎట్లా విమర్శిస్తారని ఫైర్ అయ్యారు.

# కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే ఉద్యోగం పోతుందని రేవంత్ రెడ్డికి భయం: కేటీఆర్

- కృష్ణా జలాల విషయంలో ఉత్తరం రాసి చేతులు దులిపేసుకున్నారని విమర్శ
- రేవంత్ రెడ్డి 'ఆర్' ట్యాక్స్‌పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సవాల్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్న

**హైదరాబాద్ :** కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తే తన ఉద్యోగం పోతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కేవలం ఉత్తరం రాసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతామని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ నల్గొండలో ధర్నా చేసిన తర్వాతనే అసెంబ్లీలో ఈ అంశంపై తీర్మానం చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో 'ఆర్' ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారని, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి చేతనైతే 'ఆర్' ట్యాక్స్‌పై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా చర్యలు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. ఆయన బీజేపీలో చేరతారని లోపాయికారి ఒప్పందం ఏమైనా ఉందా? అని నిలదీశారు. అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి బావమరిది అక్రమాలకు పాల్పడ్డాడని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు చేసిందని, అయినప్పటికీ చర్యలు లేవని విమర్శించారు. సుంకిశాల ప్రమాదంలో కూడా రేవంత్ రెడ్డి ఎవరిని కాపాడుతున్నారో తెలుసని కేటీఆర్ అన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు: మంత్రి కొండా సురేఖ

తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, కానీ ఏ రోజూ బిఆర్ఎస్‌పై ఎందుకు మాట్లాడడం లేదని మండిపడ్డారు. ఈ ఎంఎల్‌సి ఎన్నికలు ఎంతో కీలకమైనవని, విద్యావేత్తగా అన్ని సమస్యలు తెలిసిన నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దయాకర్, మాజీ ఎంఎల్ఎ మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ తొత్తులుగా బండి సంజయ్, కిషన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బిజెపిని ఎదిరిస్తున్న ఏకైక నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వెనకబడి పోయిందన్నారు. ఒక్క సంవత్సరంలోనే సిఎం రేవంత్‌రెడ్డి 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశారని, రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తారన్నారు. కులం, మతంపై విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపికి బిసిల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ప్రజలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తున్నారని, ఇప్పటికే ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు దాదాపు 90 శాతం వరకు అందాయన్నారు.

ఈ సమావేశంలో పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, గంప మహేందర్, ఇమాం అత్తు, తాడురి శ్రీనివాస్‌గౌడ్, నాయిని నర్సింహారెడ్డి, ముద్దం లక్ష్మి, బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, మీసం నాగరాజు, రియాజ్, మహేందర్, చాంద్‌పాష, సూర్యవర్మ, మజర్ మాలిక్ , ఖలిం, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, గయాస్, రాషేద్, శ్రీనివాస్, నర్సింలు, మధు తదితరులు ఉన్నారు.

# పసుపు బోర్డుకు చట్టబద్ధత లేదు : ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్ :** కేంద్రం పేరుకే గెజిట్ జారీ చేసి పసుపు బోర్డు ఏర్పాటు చేసిందని, కానీ పసుపు బోర్డుకు చట్టబద్ధత లేదని ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా పట్టణంలోని పసుపు మార్కెట్ యార్డును ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పసుపు రైతుల సమస్యలు, పసుపు ధరలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పసుపు ధరలు పడిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత ఉంటే బయటి దేశాల నుంచివచ్చే నాసిరకం పసుపు దిగుమతులు తగ్గుతాయని, స్థానికంగా పసుపునకు మంచి రేటు వస్తుందని తెలిపారు. వ్యాపారులంతా సిండికేట్‌గా మారి పసుపు ధర తగ్గిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగైదు రోజులు వేచి చూసినా పసుపు కొనడం లేదని, ఒక రకంగా రైతును బ్లాక్‌మెయిల్ చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నదని ఆరోపించారు.

ఎంత మంచి నాణ్యత గల పసుపునకు అయినా మంచి ధర ఇవ్వడం లేదని, రూ.12 వేల కనీస ధర కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని అన్నారు. అంతకు తక్కువ ధర ఉంటే మిగతా డబ్బును బోనస్ రూపంలో ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, తక్షణమే పసుపునకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత, కనీస మద్దతు ధర కోసం కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు. మార్చి 1లోపు బోనస్ ప్రకటించకపోతే కలెక్టరేట్‌ను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బనకచర్ల నుంచి మన నీటిని ఏపి ఎత్తుకుపోతుంటే మూరపు ముఖ్యమంత్రి చూస్తూ నిలబడ్డారంటూ రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. తెలంగాణ హితం కోరితే ఏపి సిఎం చంద్రబాబు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి ఎందుకు లేఖ రాయం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి తెలంగాణ రైతుల కంటే చంద్రబాబుపై ఎక్కువ ప్రేమ ఉందా అంటూ ధ్వజమెత్తారు. రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలను ఇచ్చి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా అని నిలదీశారు.

ప్రజాభవన్‌లో ఏపి, తెలంగాణ సిఎంల సమావేశం తర్వాత బనకచర్ల ప్రాజెక్టు చేపడతామని చంద్రబాబు ప్రకటించారని, బాబుకు రేవంత్‌రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాత ఆయన ప్రకటన చేశారని ఆరోపించారు. గోదావరి నది నుంచి 200 టిఎంసిలను తరలించడానికి ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. మన దగ్గరి నుంచి 200 టిఎంసిల నీటినిఏపి ఎత్తుకపోతుంటే ముఖ్యమంత్రి చూస్తున్నారని ఆరోపించారు.

తెలంగాణ రైతుల కంటే రేవంత్‌రెడ్డికి ఎక్కువ ప్రేమ చంద్రబాబుపై ఉందా. రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలు ఇచ్చి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా, తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరారు. ఈ విషయంలో మాట్లాడవద్దని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా రేవంత్ తీరులో మార్పు రాలేదని, బహుశా కోర్టు మరోసారి చివాట్లు పెట్టాలేమో, అప్పుడు గానీ మారరేమో అని ఎద్దేవా చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మద్దతుగా నిలబడి గెలిపించుకోవాలి







## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సత్యమేవ జయతే -మెదక్** గారికి మద్దతుగా మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశం లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ లు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ బాబు, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ అవుల అంజి రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాణాలతో కూడిన విద్య, ఆరోగ్య భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 14 నెలల పాలనలో 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 7500 ఉద్యోగాలను కల్పించామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే వేలాది ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన పరీక్ష ఫలితాలను వెల్లడిస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లను విడుదల చేస్తామన్నారు. దేశంలో 1931లో నిర్వహించిన కుల గణన సర్వే ను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. కుల గణన ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ వెనుకబాటు వివరాలను తెలుసుకొని వారి అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించడానికి కుల గణన సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా కులాలలో అసమానతలు పోవాలని ఎస్సీ వర్గీకరణ చేపట్టడం రాష్ట్రంలో జరిగిందన్నారు. ఈ వర్గీకరణ ఏ ఒక్క కులానికి, మతానికి వ్యతిరేకం కాదన్నారు. వర్గీకరణ పై అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. పేదలను, రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కార్యకర్తలు లేనిది నాయకుడు లేడు అన్నారు.., కార్యకర్త లేనిది పార్టీ లేదని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. మహిళా నాయకత్వం ఎదగాలని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా కృషి చేపట్టిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి విద్యావంతుడు, విద్యా ప్రదాత ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారిని ఎన్నికల పోటీలో నిలిపామన్నారు. ప్రతి సంవత్సరం 50 వేల మంది గ్రాడ్యుయేట్లును రాష్ట్రానికి అందించిన ఘనత వారికి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన పట్టభద్రుల ఓటర్ లిస్టును పట్టుకొని ఓటర్ లను కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అభ్యర్థి గుణగణాలను వివరించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నకిలీ సర్టిఫికెట్స్ తో గద్వాల్ తాలూకాలో వ్యవసాయ శాఖ ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించిన వ్యక్తి అరెస్ట్..




**సత్యమేవ జయతే -జోగులాంబ గద్వాల జిల్లా** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఘాజీ పోరీ, హండి విశ్వవిద్యాలయలనుండి నకిలీ సర్టిఫికెట్స్ ను ఉపయోగించి వ్యవసాయ శాఖ గద్వాల్ తాలూకాలో ఐదు సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించిన కట్రావత్ నరేష్ ,నకిలీ సర్టిఫికెట్స్ ను పొందడానికి సహకరించిన పెరుమల నాగరాజ్ ను అరెస్ట్ చేసినట్లు వెల్లడించిన గద్వాల్ డి.ఎస్పీ వై.మోగిలయ్య, సి.ఐ టంగుటూరి శ్రీనివాస్లు, ఎస్.ఐ. కళ్యాణ్ రావ్..

# రెండు బైకులు డి ముగ్గురికి గాయాలు ఒకరు సురక్షితం





**సత్యమేవ జయతే-నవాబ్ పేట్** నవాబుపేట్ మండలం మహితాబ్ ఖాన్ గూడ ప్రధాన రహదారిపై మసీద్ దగ్గర ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరు సురక్షితంగా ఉన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ముబారక్పూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్ పైన తమ గ్రామానికి వెళ్తుండగా బీహార్ రాష్ట్రం నుంచి మన రాష్ట్రంలో పనిచేసుకుంటూ జీవిస్తున్న ఇద్దరు వ్యక్తులు మోమిన్ పెట్ వైపు వస్తూ ఎదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడ స్థానికంగా ఉన్నటువంటి వ్యక్తులు ప్రభుత్వ ఆంబులెన్సుకు 108 లోకి ఫోన్ చేయగా కొండాపూర్ మండలానికి చెందిన ఒక అంబులెన్స్ మోమిన్పేట్ మండలానికి చెందిన ఒక అంబులెన్స్ రెండు ఆంబులెన్సులు సంఘటన స్థలానికి చేరుకొని మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్వయం సహాయక సంఘ సభ్యులందరికి నిర్దేశించిన బ్యాంకు లింకేజి రుణాలను సకాలములో అందించి ఉపాధులు పెంచాలి

### - అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్



**సత్యమేవ జయతే -సిద్దిపేట** శనివారము సిద్ధిపేట కల్లెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి సెర్ప్ మరియు మెప్మా ఉద్యోగుల సమీక్ష సమావేశానికి హాజరై యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను, ఇందిరా మహిళా శక్తి-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను, పాడి పశు వుల కొనుగోలు యూనిట్స్ ను, యునిఫారం స్టిచింగ్ పై మండల స్థాయి ఎ.పి.యం, సి.సి లను రివ్యూ నిర్వహించారు
2024-25 ఆర్థిక సం,, లో రూ,, 895.61 కోట్ల యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను అందించవలసి ఉండగా రూ,, 831.98 కోట్ల రుణాలను అందించడం జరిగిందని మిగిలిన రూ,, 63.62 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలను మార్చ్,7 లోపు అందించి అన్ని మండలాలు 100% టార్గెట్ పూర్తి చేయాలనీ ఆదేశిస్తూ, మెప్మా ఉద్యోగులు కూడా తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అలాగే యన్.పి.ఎ ఉన్న యస్.హెచ్.జి లకు యం.సి.పి లు చేయకూడదని తెలుపడం జరిగింది మరియు టి.జి.బి బ్యాంకు పరిధిలో చాలా కాలంగా యం.సి.పి లు పెండింగ్ ఉన్నందున సత్వర చర్యలు తీసుకోవలసినదిగా యల్.డి.యం ను సూచించారు
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో ప్రత్యేక చొరవ చూపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గ్రౌన్డింగ్ జరిగేలా చూడాలని, పాడి పశువుల యూనిట్ ల గ్రౌన్డింగ్ ను వచ్చే సమీక్ష సమావేశము లోపు పూర్తి చేయాలని ఎ.పి.యం మరియు స్త్రీ నిధి స్టాఫ్ ను ఆదేశించడం జరిగింది.
డి.ఆర్.డి.ఓ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ బ్యాంకు లింకేజి ను జిల్లా లో మొదరి వరుస లో ఉంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బ్యాంకు లో సబ్మిట్ చేసిన ప్రతి యం.సి.పి సాంక్షన్ జరిగేల చూడాలని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థులకు యునిఫార్మ్స్ సకాలములో అందించి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి స్వయం సహాయక సంఘాలు మంచి పేరును పొందాయని, అదే స్పూర్తితో ఈ సంవత్సరం కూడా సకాలములో విద్యార్థులకు స్కూల్ యునిఫార్మ్స్ స్తిచింగ్ చేసిన అందించడానికి తరగతుల వారిగా కొలతలు తీసుకొని రిపోర్ట్ అందిచాలని తెలిపినారు.
ఈ కార్యక్రమములో యల్.డి.యం హరి బాబు గారు, పి.డి-డి.యం.సి కె,హనుమంత రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ టి.మధుసూదన్, డి.పి.యమ్స్, ఎ.పి.యమ్స్, సి.సి లు, టి.యం.సి లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలి -సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ





### -సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ

**సత్యమేవ జయతే -కొండాపూర్** సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ చౌరస్తా శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఎన్నికల సన్నాక సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ సిట్టింగ్ సీటు గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. రఘునందన్ రావు దుబ్బాకకు ఎమ్మెల్యేగా, మెదక్ ఎంపీగా ఉండి ఒక్క రూపాయి అయినా తీసుకురాలేదన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణకు గాడిద గుడ్డు తెచ్చారని ఫైర్ అయ్యారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి మద్దతు ఇస్తుందని అన్నారు. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ 14 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యావేత, నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తల పైన ఉందని అన్నారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ అభ్యర్థి విద్యార్థులకు సేవ అందిస్తున్నారని, నరేందర్ రెడ్డి లాంటి వ్యక్తులు సమాజానికి చాలా అవసరమని అన్నారు. ఏ ఎన్నికలు అయినా ఓటు ఆయుధమని అదే మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని, జాబ్ క్యాలెండర్ను అమలు చేస్తామని చెప్పి 56వేల మందికి ఉద్యోగాలు కల్పించామని అన్నారు. పట్టభద్రులందరూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా ఇన్చార్జ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

## పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**సత్యమేవ జయతే- మెదక్**మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం , జిల్లాలోని. హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.అనంతరం 9 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయుల సస్పెన్షన్.

### -ఆర్డీవో విచారణ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**సత్యమేవ జయతే-కంగ్టి** కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల,కళాశాల వరుసతిగృహంలో విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సస్పెన్షన్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కంగ్టి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులతో వంటలు చేసిన వార్తలు వెలువబడడంతో వెంటనే కలెక్టర్ నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక్ చక్రవర్తిని విచారణకు ఆదేశించారు. ఆర్డీవో గురువారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు వంట చేసిన విషయం వాస్తవమేనని కలెక్టర్కు నివేదిక సమర్పించడంతో ఆర్డీవో నివేదిక ఆధారంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి. మహేష్, టి జి టి ( మ్యాథ్స్ )ఉపాధ్యాయులు కె.శివకుమార్ లను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్కు గురైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఏకాగ్రతతో చదివితే విజయం మీదే-మోటివేషనల్ స్పీకర్ లోకనాథం

**సత్యమేవ జయతే/హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని బోరుపట్ల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాజు, ఆధ్వర్యంలో శనివారం మోటివేషనల్ స్పీకర్ లోకనాథం పదవ తరగతి విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి, గురి కావ్వొదు అని ఆరోగ్యపరంగా చాలా జాగ్రత్తగా తీసుకోవాలని సరైన ప్రాణాలికతో చదివితే 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి విద్యార్థులు సీక్రెట్ ఆఫ్ ఎక్సెస్ టైం మేనేజ్మెంట్ మెమొరీ టెక్నిక్స్ గోల్డ్ సిట్టింగ్ తదితర అంశాలపై సరైన ప్రణాళికతో చదివితే పదికి పది మార్కులు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు



బట్టి పట్టకుండా మనసుపెట్టి చదువుతే సాధ్యం కానిది ఏది లేదని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోరుపట్ల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## మహా కుంభమేళలో పుణ్య స్నానాలు చేసిన తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో పాల్గొని త్రివేణి సంగమంలో సంగమ స్నానం చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు . గడ్డం. ప్రసాద్ కుమార్. తది తరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరిని కలుపుకుని పోవాలి: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.** శనివారం వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో జరిగిన మాజీ ఎమ్మెల్యే నివాసం లో వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు %డ% కార్యకర్తల అభిప్రాయం మేరకు వికారాబాద్ మండల నూతన జనరల్ సెక్రెటరీగా శివకుమార్, మండల ఎస్ సి సెల్ విభాగం అధ్యక్షులుగా లిసిద్దులూర్ శీనుమండల బి సి సెల్ విభాగం అధ్యక్షులుగా మల్లేష్ యాదవ్, యూత్ జనరల్ సెక్రటరీగా ఎర్రవల్లి శ్రీధర్ రెడ్డి, సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీగా శ్రీనివాస్ గౌడ్ లని నియమించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగల్ల అశోక్ మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు సత్యయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, హన్మంత్ రెడ్డి, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ధ్యాచారం మల్లికార్జున్, మాజీ వార్డు మెంబర్ మల్లేష్, .సాయిలు, సునిల్, అనిల్, బాలరాజు, ప్రవీణ్, షఫీతదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారికి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎప్పటికప్పుడు పార్టీలోని పెద్దల సలహాలు, సూచనల మేరకు ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగాలిని, అందరి సహాయ సహకారాలతో మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు...

## ఖేడ్ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో బైపాస్ గతుకుల రోడ్డుకు మరమ్మతులు చేయించిన తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డులో గల సేవలాల్ చౌక్ నుండి పంచగామ క్రాస్ రోడ్ వరకు ఉన్న రోడ్డు కొన్ని సంవత్సరాలుగా గతుకులమయంగా మారి, రాకపోకలకు అనుకూలంగా లేదు . ఈ విషయం నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి దృష్టికి రావడంతో, వీలైనంత త్వరగా మరమ్మతుల చేపట్టాల్సిందిగా ఖేడ్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ కు పనులు పర్యవేక్షించాలని ఆదేశించినారు. గతుకులమయంగా ఉన్న రోడ్డు పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ మాట్లాడుతూలి ఈ రోడ్డు మరమ్మత్తులతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. పట్టణం గుండా వెళ్లే భారీ వాహనాలు కూడా ఈ రోడ్డు గుండా వెళ్లడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తగ్గుతాయన్నారు. రాయిపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు కూడా ఈ రోడ్డుతో దూరభారం తగ్గుతుందన్నారు. ఉదయం వేళలో ఈ రోడ్డు గుండా వాకింగ్ కు ఉపాధ్యాయులకు, గృహిణులకు అనుకూలంగా మారిందని పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాశీ విశ్వనాథున్ని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....



**సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్** :వారణాసి (ఉత్తరప్రదేశ్) ప్రసిద్ధ కాశీ విశ్వనాథ దేవాలయాన్ని శనివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించి స్వామి వారికి పూజలు చేశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ కాశీ విశ్వనాథ దేవాలయంతో పాటుగా విశాలాక్షి, కాలభైరవ దేవాలయాలను సందర్శించారు.సన్నిహితులతో కలిసి దేవాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆలయాధికారులు, పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, తదితరులు ఉన్నారు.

# జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయండి..

**బీసీ కులగణన దేశానికే ఆదర్శం..**

**రేవంత్ నాయకత్వంలో సామాజిక న్యాయం...**

**బీసీలంతా ముఖ్యమంత్రి రేవంత్ కు రుణపడి ఉంటాం..**

**ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చండి...**

**ముఖ్యమంత్రి గారికి వినతిపత్రం అందజేత..**

**నీలం మధు ముదిరాజ్...**

**సీఎం రేవంత్ ఆధ్వర్యంలో పూలే భవన్ లో బీసీ ముఖ్య నేతల సమావేశం...**

**పలు కీలక అంశాలపై చర్చ...**





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం జ్యోతిరావు పూలే భవన్ (ప్రజా భవన్ ) లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించి బీసీల అభ్యున్నతికై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి సమక్షంలో వినతి పత్రం అందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటివరకు తమ వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్ ను ఏర్పాటు చేసిన విషయం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు ముఖ్య నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నీలం మధు జనాభా దామాషా ప్రకారం బీసీ లోని అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం రిజర్వేషన్లు కల్పించే అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీ "డీ" నుంచి బీసీ "ఏ" లోకి చేర్చాలని ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తు దీర్ఘ కాల డిమాండ్లను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తున్నారని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలో రాజ్యాంగ అంశాలకు అనుగుణంగా బిల్లును ఆమోదించనున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడలేని లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ లో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు,బీసీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి.

**పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ ఫిబ్రవరి 23: సత్యమేవ జయతే** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం కేంద్రంలో శనివారం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.
అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.
అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం 9 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గంలో పోస్టల్ కార్డుల ఉద్యమం





**సత్యమేవజయతే నారాయణఖేడ్** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు రవాణా సౌకర్యం కొరకు ప్రతి ఒక్కరికి ఎలక్ట్రికల్ స్కూటీని పంపిణీ చేస్తామని కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ చెప్పి మమ్మల్ని మోసం చేశారని నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు పోస్టల్ కార్డు రాసి ప్రియాంక గాంధీకి పోస్ట్ ద్వార పంపించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి కూతురి టిఆర్ఎస్వి స్టేట్ జనరల్ సెక్రెటరీ మహా రెడ్డి శ్రేయ రెడ్డి వారితోపాటు మాజీ టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఆంజా గౌడ్, జిల్లా నాయకులు అశోక్ రెడ్డి మండల పార్టీ యువత అధ్యక్షుడు మచ్చేందర్, నాయకులు ప్రశాంత్ సాగర్, చంద్రశేఖర్ రెడ్డి, చింటూ నరేష్, ప్రమోద్ గౌడ్, భూమేష్, గౌరీ ప్రసాద్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్ తయారీలో ఇంజనీర్ల పాత్ర కీలకం....







**ఆటోమెటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు....**

**మారుతి సుజుకి సిటిఓ సివి రామన్....**

**బి వి ఆర్ ఐ టి లో ఈ బాహ సే ఇండియా**

**మూడవరోజు స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్స్...**



**సత్యమేవ జయతే/నర్సాపూర్:** ప్రస్తుత ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్స్ వెహికల్స్ తయారీ రంగాలలో ఇంజనీర్స్ పాత్ర కీలకమని మారుతి సుజుకి సిటిఓ సివి రామన్ అన్నారు నర్సాపూర్ బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో కొనసాగుతున్న ఈ బహ సే ఇండియా పోటీలు మూడవ రోజు న స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్స్ సదస్సుకు ముఖ్య అతిథిగా మారుతి సుజుకి సిటిఓ సివి రామన్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జట్ల విద్యార్థులను పూర్వ విద్యార్థుల కమిటీలను సాంకేతిక బృందాలను న్యాయమూర్తులను కలసి ఈవెంట్ గురించి వాటి ప్రాముఖ్యతను ఎలక్ట్రికల్ ఆటోమెటిక్ రంగాలలో ఉద్యోగ అవకాశాలను ప్రస్తుతం ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ గురించి తన అనుభవాలను విద్యార్థులతో కలిసి వారి అనుభవాలను పంచుకోని విద్యార్థులను అభినందించారు అదేవిధంగా ఆటోమెటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు మెకానికల్ ఎలక్ట్రికల్ ఎన్నాల్యూమినేషన్ పద్ధతులను పరిశీలించి పలు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ బాహ సే ఇండియా 2025 మూడవరోజు విద్యార్థులు ముందుకు సాగడం వల్ల ఉత్తేజ పరమైన పరిణామాలు జరిగాయి ఇంజనీరింగ్ యొక్క పనితీరు మరియు పరిమితులు ఈవెంట్ యొక్క సాంకేతిక సవాల నుండి అధిక అంచనాలతో పోటీ జట్లలో అత్యుత్తమ ప్రదర్శనను అందించడం విద్యార్థులు ఖచ్చితమైన పనితీరును ప్రదర్శించడం యాక్సిడెంట్ యుక్తి స్లైడ్ ఫుల్ సస్పెన్షన్ అండ్ ట్రాక్షన్ వంటి కీలకమైన పరీక్షలు నిర్వహించబడ్డాయి అన్నారు ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రిన్సిపాల్ సంజయ్ దుబే డీజీఎం కాంతారావు మేనేజర్ బాపిరాజ్ ఏవో సురేష్ ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థినిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



**సత్యమేవ జయతే - పెద్దపల్లి** పెద్దపల్లి : శనివారం రోజు పెద్దపల్లి మండలం పెద్దబొంకురు గ్రామంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వలన మరో నిండు పసిబిడ్డ తల్లి కలవెన సౌమ్య గారు మరణించడం చాలా బాధాకరమైన విషయం
ఇట్టి విషయాన్ని తెలుసుకున్న
పెద్దపల్లి నియోజకవర్గం
బిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష గారు
వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లం భూమేష్ , తెలంగాణ జాగృతి నాయకుడు మనోజ్ , గజ్జెల అఖిల్ , ఒద్ది నరేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకానికి సంబంధించిన నిధులను పక్కదారి పట్టించడం సరికాదు : నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్

**సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ : తెలకపల్లి మండల కేంద్రంలో పీఎం శ్రీ పథకంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరినీ వివిధ పాఠశాలలను పరిశీలించే క్రమంలో విద్యార్థులకు ఎలాంటి వాహన సౌకర్యం కల్పించకుండా ఎర్రటి ఎండలో దాదాపు 3 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన నడిపించారు.విద్యార్థులు కాళీ నడకన వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో స్వేరోస్ నాయకులు విద్యార్థులను పరామర్శించి, విషయం తెలుసుకోగా విద్యార్థులకు ఎలాంటి రవాణా సౌకర్యాలు కల్పించలేదని,మిట్ట మధ్యాహ్నం ఎర్రటి ఎండలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు వెళ్లి వస్తున్నాం అని విద్యార్థులు తెలియజేశారు... ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా ప్రధాన



కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ కేంద్రం నుంచి రాష్ట్ర నుంచి వస్తున్న నిధులను పక్కదారి పెట్టే విధంగా తెలకపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ చేస్తున్నారని ద్వజమెత్తారు,ఎర్రటి ఎండలో విద్యార్థులు కనీసం బస్సు సౌకర్యం కల్పించకుండా విద్యార్థులను దాదాపు 3 కిలోమీటర్లు దూరం కాళీ నడకన నడిపించడం సరైన పద్ధతి కాదని తెలియజేశారు, విద్యార్థులకు వసతులు కల్పించకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్న హై స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వేరోస్ సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, నాయకులు కొమ్ము అఖిల్, కవి కుమార్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదికి రూ.520తో రూ.10 లక్షల బీమా

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : భవిష్యత్తు కోసం పొదుపు చేయడం ఎంత అవసరమో, అనుకోని సంఘటన ఎదురైనప్పుటు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే హెల్త్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సైతం అంతే అవసరం. అనుకోనిది జరిగి ఇంటి పెద్ద మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడాల్సి వస్తుంది. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రమాద బీమా అండగా నిలుస్తుంది. అయితే, చాలా మంది ఈ ఇన్సూరెన్స్ తీసుకునేందుకు ఇష్టపడరు. ప్రీమియం ఎక్కువగా ఉంటుందని వెనకడుగు వేస్తుంటారు. అలాంటి వారందరికీ పోస్టల్ శాఖ అదిరే ఆఫర్ అందిస్తోంది. చాలా తక్కువ ప్రీమియంతోనే బీమా సౌకర్యాన్ని కల్పిస్తోంది. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల భాగస్వామ్యంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తోంది.

**- ఏడాదికి రూ.520తో రూ.10 లక్షల బీమా**

పోస్టాఫీసు అందిస్తున్న యాక్సిడెంటల్ ఇన్సూరెన్సులో ఇది అద్భుతమైన స్కీమ్ అని చెప్పవచ్చు. కేవలం రోజుకు రూపాయిన్నర చెల్లించి ఏకంగా రూ.10 లక్షల కవరేజీ తీసుకోవచ్చు. టాటా ఏఐజీ తో కలిసి పోస్టల్ శాఖ ఈ బీమా కల్పిస్తోంది. ఏడాదికి రూ.520 చెల్లిస్తే సరిపోతుంది. పాలసీదారుడు ప్రమాదంలో మృతి



చెందినట్లయితే నామినీకి రూ.10 లక్షలు ఇస్తారు. లేదా శాశ్వత అంగ వైకల్యం, పాక్షిక వైకల్యం ఏర్పడిన సందర్భంలోనూ రూ.10 లక్షలు ఇస్తారు. ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చేరిన తర్వాత వైద్య ఖర్చులకు రూ. 1లక్ష ఇస్తారు. పాలసీదారు మరణిస్తే అలాగే 21 సంవత్సరాలలోపు ఇద్దరు పిల్లల చదువు కోసం రూ. 1 లక్ష ఇస్తారు. దీంతో పాటు ఒకటి, రెండు రోజుల చికిత్స కోసం ఆసుపత్రిలో చేరితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం ఖర్చు చెల్లిస్తారు. గరిష్ఠంగా రూ.1 లక్ష వరకు వస్తాయి.

**- రూ.755తో రూ.15 లక్షలు..**

నిపా బూపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ భాగస్వామ్యంతో మరో ప్రమాద బీమా అందిస్తోంది. ఏడాదికి రూ. 755 చెల్లిస్తే చాలు. పాలసీదారు ప్రమాదంలో మృతి చెందితే నామినీకి రూ.15 లక్షలు ఇస్తారు. శాశ్వత వైకల్యంతో పాటు పాక్షిక వైకల్యానికి సైతం రూ.15 లక్షలు ఇస్తారు. వైద్య ఖర్చులకు లక్ష రూపాయలు, ఆసుపత్రిలో సాధారణ వైద్యం కోసం రోజుకు రూ.1000 ఇస్తారు. ఐసీయూలో చేరితే రోజుకు రూ. 2 వేలు చెల్లిస్తారు. ఒక వేళ కాలు లేదా చేయి విరిగినట్లయితే రూ.25 వేల వరకు చెల్లిస్తారు. పిల్లల ఉన్నత చదువు, పెళ్లి కోసం రూ.1 లక్ష వరకు అందిస్తారు. ఈ బీమా పాలసీలు తీసుకునేందుకు 18 నుంచి 65 ఏళ్ల వయసులోపు వారు అర్హులు. ఈ పాలసీలు తీసుకునేందుకు ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకులో ఖాతా ఉండాలి. అయితే రూ. 100 తోనే అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. పోస్ట్ పేమెంట్ బ్యాంకు బ్రాంచుకు వెళ్లి ప్రమాద బీమా పాలసీ కొనుగోలు చేయవచ్చు. ఆటో డెబిట్ సౌకర్యంతో ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ రెన్యువల్ అయ్యేలో ఆప్షన్ ఎంచుకోవచ్చు.

# బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ యం. సి .ఎస్ .సి .ఎల్ .చెర్మెన్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించినసందర్భం పురస్కరించుకొని తెలంగాణ బీసీ ఐక్యవేదిక చైర్మన్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ద్వారా ఘన సన్మానం.

**సత్యమేవ జయతే - హైదరాబాద్**
హైదరాబాద్ : బి . జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారిని ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించడం సంతోషం . జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు కూడా బీసీలే బీసీల ఉద్యమంలో అన్ని విధాల నేను సహకరిస్తానని న్యాయపోరాటంలో బీసీలకు సహాయం చేస్తానని వాగ్దానం చేయడం జరిగింది బేరి రామచంద్ర యాదవ్ గారు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి సేవలను గుర్తించుకొని భవిష్యత్తులో కూడా మీ సేవలు అవసరమని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి న్యాయపోరాటం చెయక తప్పదని రాజకీయంగా



సామాజికంగా అన్యాయానికి గురి అయి అన్ని విధాల పేదరికంలో మగ్గుతున్న బీసీ కులాలకు రాజ్యాంగపరంగా న్యాయం చేయాలని జ్ఞానేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రి కి తెలియజేయాలని సందేశం పంపడం జరిగింది. ముదిరాజ్ సంఘాలకు మరియు బీసీలను కలుపుకొని అన్ని విధాల న్యాయం జరిగేటట్టు ముఖ్యమంత్రికి ఒప్పించి ప్రభుత్వం ద్వారా బడ్జెట్లోనూ విద్య వైద్యం ఉపాధి ఉద్యోగాల్లోనూ సహాయం చేయాలని ప్రభుత్వానికి సిఫారసుచేయాలని కోరడం జరిగింది. జ్ఞానేశ్వర్ గారు కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చి బీసీ కులాల అందరికీ ఏ విధంగా అన్యాయం జరుగుతుందో వివరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ తో పాటు సన్మానంలో జంగయ్య యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, రాఘవేందర్ గౌడ్, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం పద్మశాలి సంఘం మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఫిర్యాదు



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి పైన దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ సోషల్ మీడియా హ్యాండిల్స్ '(ఎర్రవల్లి ఫాంహౌస్లో క్షుద్ర పూజలు'అమెరికాలో స్థిరపడనున్న గులాబీ బాస్..!) అని తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న సోషల్ మీడియా హ్యాండిల్స్ మరియు నకిలీ వార్తా పత్రికలు (తెలంగాణ న్యూస్ టుడే, నా తెలంగాణ, జై తెలంగాణ )అనే వార్తా పత్రికల తో దుష్ప్రచారం చేస్తున్న సతీష్ మన్నె ,సుప్రియా శ్రీనేట్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఐటీ సెల్ స్టేట్ హెడ్),మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి పై సిసిఎస్లో ఫిర్యాదు ఇచ్చిన గోషామహల్
బిఆర్ఎస్ పార్టీ నాయకులు తగిన చర్యలు తీసుకోవాలి అని కోరిన గోషామహల్ నాయకులు శైలేష్, అనిల్ కుమార్, ప్రదీప్ రాజ్, మరియు ఇతర బిఆర్ఎస్ నాయకులు.
ఆశిష్ కుమార్ యాదవ్ గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ.
%ళి10:09ా్రవీ, 2/22/2025ర% ం91 63097 61306: ఎండ్

## విద్యార్థులకు వడ్డించే కూరగాయలు, బియ్యంలో ఎలుకల మలవిసర్జనలు



**సత్యమేవ జయతే మనూర్** సిర్గాపూర్ మండలం కేంద్రంలో గల ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులకు వంట చేసే కూరగాయలు మురిగిపోయినవి ఉండడంతో పాటు విద్యార్థులకు వడ్డించే బియ్యంలో ఎలుకలు తిరుగుతూ మలవిసర్జన చేసిన బియ్యాన్ని వండుతున్నారు.ప్రిన్సిపల్ ను వివరణ అడగగా కింద పడిన బియ్యాన్ని బియ్యం బస్తాలలో వేసామని, పొంతన లేని సమాధానం చెప్పడం జరిగింది. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక యువకులు తెలిపారు.

## నీటి సమస్యను తీర్చండి



**సత్యమేవజయతే నారాయణఖేడ్**సిర్గాపూర్ మండలం సర్వ్యానాయక్ తండ గ్రామం మా యొక్క సమస్య నీటి సమస్యను గత 10 సం నుండీ మాకు నీటి సమస్య ఉంది కేసీఆర్ హయంలో మిసన్ భగీరథ నీరు వచ్చేది కాని ఇప్పుడు అదీ కూడ రావడం లేదు వచ్చిన దానికి మేమూ 6 రోజుల నుండి వాటినీ భద్రపరిచి మేమూ వాటినీ వాడుతుంటిమ్. ఆ నీరుని మేము తాగితే చిన్న పిల్లలకి వామ్టింగ్ మరియు విరోచనాలు చిన్న పిల్లలు పాలు కావడం జరిగింది.కనీసం హాస్పిటల్ చూపిద్దం అనుకున్నా రోడ్డు సమస్య సరిగా లేదు.108కి కాల్ చేసిన వారు కూడ మీ తాండ రోడ్డు బాగాలేదు అని చెప్పే వారు సార్ దయచేసి ముఖ్యమంత్రి గారు మా సమస్యను తీర్చాలని తాండ నాయకులు శంకర్ నాయక్, భీమ్ రావు, హరిలాల్, ప్రకాష్ నాయక్ మిగతా తాండ పెద్ద మనుషులు మహిళలు వేడుకుంటున్నారు.

## శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకురాలు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం పోతాన్ పల్లి(ఆర్) గ్రామంలో శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కూతురు రాష్ట్ర యువ నాయకురాలు మహా రెడ్డి శ్రేయ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ కృష్ణ,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు ఆంజా గౌడ్, మండల పార్టీ యువత అధ్యక్షుడు మచ్చేందర్, నాయకులు శ్రీధర్ రెడ్డి, శంకర్,ప్రశాంత్ సాగర్, చంద్రశేఖర్ రెడ్డి, చింటూ నరేష్, ప్రమోద్ గౌడ్, భూమేష్, తదితరులు ఉన్నారు.

## అక్రమ కేసులను అరికట్టండి.వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మీద అక్రమ కేసు పెట్టాలని చూస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా శనివారం డీజీపీ కార్యాలయానికి వెళ్లి డీజీపీ జితేందర్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యేలు ముఠాగోపాల్ గారు, కాలేరు వెంకటేశ్ గారు తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ గారు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గారు, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ దేవీప్రసాద్ రావుగారు, మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ గారు మరియు సీనియర్ నాయకులు దాసోజు శ్రావన్ గారు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి మాతా శిశులో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తల్లి మరణించింది



**సత్యమేవ జయతే - పెద్దపల్లి** పెద్దపల్లి : కలవైన సౌమ్య భర్త నవీన్ నిన్న పొద్దున 21 రోజున పెద్ద ఆపరేషన్ చేయగా ఈరోజు రాత్రి 2 గంటలకు సీరియస్ కండీషన్ లో తల్లి ఉందని కరీంనగర్ హాస్పిటల్ కు పంపించారు. అక్కడి డాక్టర్లు తల్లి చనిపోయి గంట అవుతుందని అన్నారు. ఇలా పెద్దపల్లి మాతాశిశులో జరగడం మొదటి సారి కాదు, ఇదివరకు అదే పెద్దబొంకూరు ఊరికి చెందినవారు కూడా ఇలానే చనిపోయారు. పదే పదే ఇలా అవుతున్నా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది, పేద ప్రాణాలకు విలువ లేదా? తల్లి మరణానికి ఎవరు కారకులు? ప్రభుత్వం వారి పైన ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? ఇదువరకు ఒక చిన్న అబ్బాయి ప్రభుత్వ ఆసుపత్రిలో సెప్టిక్ ట్యాంక్ ఓపెన్ చేయడం వల్ల అందులో పడి చనిపోయాడు. కాంగ్రెస్ ప్రజాపాలన అంటె ఇన్వెస్టిగేషన్ పేరుతొ కాలయాపననేనా? ప్రజలకు న్యాయం మాత్రం దొరకదా?

సత్యమేవ జయతే



## విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఆర్డీవో విచారణ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**సత్యమేవజయతే** కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల,కళాశాల వరుసతిగృహంలో విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సస్పెన్షన్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కంగ్టి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులతో వంటలు చేసిన వార్తలు వెలువబడడంతో వెంటనే కలెక్టర్ నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక్ చక్రవర్తిని విచారణకు ఆదేశించారు. ఆర్డీవో గురువారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు వంట చేసిన విషయం వాస్తవమేనని కలెక్టర్కు నివేదిక సమర్పించడంతో ఆర్డీవో నివేదిక ఆధారంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి. మహేష్, టి జి టి ( మ్యాథ్స్ )ఉపాధ్యాయులు కె.శివకుమార్ లను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్కు గురైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కెపిహెచ్బి కాలనీలో పర్యటించారు. మలేషియా టౌన్షిప్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పారిశుద్ధ నిర్వహణ,







**సత్యమేవ జయతే – కుకట్పల్లి** కుకట్పల్లి : వెలగని వీధిదీపాలు టౌన్షిప్ పక్కనే ఉన్న పార్కులో సీనియర్ సిటిజన్స్ కు ప్రవేశ రుసుం వసూలు చేయడంపై కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారితో కలిసి జోనల్ కార్యాలయంలో చౌహాన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిందిగా వారు కోరారు అంతకుముందే వీరు సమస్యలను బండి రమేష్ గారి వద్ద పేర్కొనడంతో ఆయన కాలనీ వాసులతో కలిసి పార్కును టౌన్షిప్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు దీంతో చౌహాన్ శనివారం ఆయా ప్రాంతాలను, పార్కును పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రకటించారు. పారిశుద్ధ్య పనులను వెంటనే ప్రారంభించారు దీంతో కాలనీవాసులు హర్ష%శీ% వ్యక్తం చేశారు ఇన్చార్జి బండి రమేష్ గారికి జోనల్ కమిషనర్ చౌహాన్ గారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తమ స్నేహితుడి కుటుంబ దీనస్థితిని చూసి చలించిన పూర్వ విద్యార్థులు




**సత్యమేవజయతేనారాయణఖేడ్**సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ నియోజకవర్గం కంగ్టి 2004–2005 బ్యాచ్ కి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ కంగ్టి పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు ఇరవై సంవత్సరాల తర్వాత అందరు కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి ప్రణాళిక చేసే తరుణం లో తమ బ్యాచ్ లో ఉన్న అందరు స్నేహితులు సమూహం ఏర్పాటు చేసుకోగా తమ బ్యాచ్ లో ఉన్న బోర్గి గ్రామానికి చెందిన పీరాజీ అనే స్నేహితుడు మరణించిన వార్త వాళ్లకు కలచి వేయగా బ్యాచ్ లో ఉన్న స్నేహితులు పీరాజీ ఇంటికి వెళ్లి పరామర్శించగా.ఆ కుటుంబం యొక్క దీన పరిస్థితిని గ్రహించిన స్నేహితులు తక్షణ ఆర్థిక సహాయం కింద అతని కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి వాళ్ళ దాతృత్వాన్ని చాటుకోవడం విశేషం దీన్ని చూసిన వారికి పూర్వ విద్యార్థులు ఆదర్శ ప్రాయులుగా మారారు.

## పెళ్ళి ప్రధానం వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం మండల అనంతసాగర్ గ్రామం ఆప్తుడు ఆగమానోలా రాములు కూతురి పెళ్లి ప్రథనం వేడుకలో పాల్గొనీ నూతన వధువు కి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా రాములు కు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు. లక్ష్మణ్ హన్మంత్ మాజీ సర్పంచ్.శంకర్ రెడ్డి. లోకేష్ రెడ్డి రాజు రెడ్డి .బి రాజు, లక్ష్మారెడ్డి, శివారెడ్డి, నర్సిములు తదితర నాయకులు పాల్గొన్నారు

# వెన్నుపూస విరిగిన వ్యక్తికి కొత్త జీవితాన్నిచ్చిన నిమ్స్ వైద్యులు.. రాష్ట్రంలోనే తొలిసారి ఈ తరహా శస్త్ర చికిత్స





**సత్యమేవ జయతె – హైదరాబాద్** హైదరాబాద్ : ప్రమాదంలో వెన్నుపూస విరిగి వీల్ చైర్కే పరిమితమైన ఓ వ్యక్తికి నిమ్స్ వైద్యులు కొత్త జీవితాన్ని ప్రసాదించారు. నగరానికి చెందిన అంజయ్య (42)కు రెండున్నర సంవత్సరాల క్రితం ఓ ప్రమాదంలో వెన్నుపూస విరిగిపోయింది. కుటుంబ సభ్యులు నిమ్స్ దవాఖానకు తరలించగా.. రాడ్స్, స్క్రూలను అమర్చారు. కానీ ప్రమాదం జరిగిన నాటి నుంచి ఆయన రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. దీంతో వీల్ చైర్కే పరిమితమయ్యాడు. తీవ్ర నొప్పితో పాటు కదలడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితుల్లో నిమ్స్ దవాఖానలో చేర్పించారు. వివిధ పరీక్షలు నిర్వహించిన న్యూరోసర్జరీ వైద్యులు స్పైనల్ కార్డ్ స్టిములేటర్ పరికరాన్ని అమర్చేందుకు నిర్ణయించారు. న్యూరోసర్జన్లు ప్రొఫెసర్ సుచందా భట్టాచార్జి, డాక్టర్ రామనాథ రెడ్డి, డాక్టర్ స్వప్న, డాక్టర్ అవినాశ్ బృందం శస్త్రచికిత్స నిర్వహించి స్పైనల్ కార్డ్ స్టిములేటర్ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. ఈ చికిత్స ద్వారా చచ్చుబడిన కాళ్లలో చలనం వస్తుందన్నారు. నొప్పి బాధలు తగ్గుతాయని వైద్యులు తెలిపారు. న్యూరో సర్జరీ విభాగం ఈ తరహా శస్త్రచికిత్స రాష్ట్రంలోనే తొలిసారిగా నిర్వహించినట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులను అభినందించారు.

# ఏడుపాయల ఏఈవోగా అవినీతి అధికారి.. చర్చనీయంగా సర్కార్ నిర్ణయం



**సత్యమేవ జయతే – మెదక్** మెదక్ : ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఏడుపాయల క్షేత్రానికి ఏఈవోగా అంజయ్యను నియమించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏడుపాయల క్షేత్రానికి నాణ్యమైన సేవలు అందిస్తాడంటూ అవినీతి మరకలు ఉన్న అధికారిని నియమించడం ఏంటని విమర్శలకు దారితీస్తోంది. తెలంగాణలోని ఏడుపాయల వనదుర్గభవానీ మాత ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ ఆలయానికి ఏఈవోగా అంజయ్యను నియమిస్తూ ఈ నెల 19వ తేదీన ఉత్తర్వులు జారీ అయ్యాయి. అంజయ్య రెండు సంవత్సరాల పాటు ఆలయ ఏఈవో పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రతి నెల 25వేల వేతనం అందుతుందని చెప్పారు. ఈ ఉత్తర్వుల మేరకు శనివారం నాడు అంజయ్య విధుల్లో కూడా చేరారు. అయితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఏడుపాయల ఏఈవోగా నియమించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది.

అంజయ్యపై గతంలో పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా (ఏఈవోగా ) పని చేసిన అంజయ్య.. ఈ సంవత్సరం జనవరి 31వ తేదీన పదవి విరమణ పొందారు. అంతకుముందు ఆయన కొమురవెల్లి మల్లన్న ఆలయంలో సూపరింటెండెంట్గా పని చేశారు. మల్లన్న ఆలయ సూపరింటెండెంట్గా పనిచేసే సమయంలో పదోన్నతి కోసం అంజయ్య నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ను సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ధర్మశాల నిర్మాణం కోసం సేకరించిన నిధులను సైతం దుర్వినియోగం చేశారనే ప్రచారం జరిగింది. దీనిపై 2017లోనే అంజయ్యపై కేసు నమోదైంది. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది. ఇలాంటి వ్యక్తిని ఏడుపాయల ఆలయ ఏఈవోగా నియమించాలని సంబంధిత అధికారులపై ఆలయ ఈవో ఒత్తిడి తీసుకొచ్చినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

## విద్యావేత్తకు-పారిశ్రామిక వేత్తకు జరుగుతున్న పోటీ అందుకే నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి ఖేడ్ శాసనసభ్యులు




**సత్యమేవజయతే నారాయణఖేడ్** ఉమ్మడిమెదక్,నిజామాబాద్, అదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఆల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజారిటితో గెలిపించాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రైతు కుటుంబంలో జన్మించిన నరేందర్ రెడ్డి సైకిల్ పై తిరుగుతూ విద్యార్థులకు ట్యూషన్ లు చెబుతా కష్టపడి అంచెలంచెలుగా ఏదిగారు అన్నారు. గణిత శాస్త్రం ఉపాధ్యాయులుగా అనేక సేవలు అందించారు అన్నారు.35 ఏళ్లుగా విద్యారంగంలో ఉంటూ రాష్ట్రంలో 54 విద్యాలయాలను స్థాపించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా,విద్యా ప్రమాణాలు పాటిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు అన్నారు.సమాజ అభివృద్ధికి బాసటగా నిలవడానికి, పట్టభద్రులకు చేయూతగా ఉండడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా కల్పించడానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీగా పోటీచేయనున్నారు అన్నారు.ప్రతీ ఏడాది వందలాదిమంది పేదవిద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తు, విద్యాసంస్థల్లో సుమారు 5000 మందికి ప్రత్యక్షంగా, 2000 కుటుంబాలకు పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్నారు అన్నారు.రెండు మార్లు ప్రైవేట్ జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షునిగా సేవలు అందించారు అన్నారు.బిజెపి,బిఆర్ఎస్ లు లోపాయకారి ఒప్పంధాలు చేసుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని పోటీలో దింపకుండా బిజెపికి సహకారం అందిస్తుంది అన్నారు.కొన్ని పార్టీల వాళ్ళు సామాజిక మాధ్యమాలలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలి అన్నారు. నియోజకవర్గంలో 3800 గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్నాయని వారందరిని కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓట్లు వేసేలా అందరు కృషిచేయాలి అన్నారు.నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగుల,నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ మరియు నేను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులుగా ఉన్నామని, నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఏకతాటిపై సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాము అన్నారు.గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గానికి అందించిన సేవలు అమోఘమని, మున్సిపాలిటీలో ఓటు నమోదు చేశారని గుర్తు చేశారు.అనంతరం అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మార్గదర్శకాన ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను తూ.చ.తప్పకుండ అమలుకై కృషిచేస్తాను అన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో గల గ్రంధాలయాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, పాఠకులకు మధ్యాన్న భోజనవసతి కల్పించడానికి కృషిచేస్తాను అన్నారు. సిపిఎస్ విధానంకు ఓపిఎస్ విధానం అమలుకు కృషి, పెండింగులో ఉన్న ప్రైవేట్ జూనియర్, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాల ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే కృషి, వివిఆర్ ఫౌండేషన్ ప్రతీ ఒక్కరికి రూ, 3లక్షల వ్యక్తిగత ప్రమాద భీమా అందిస్తాను అన్నారు. ఖేడ్ లోని ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తానని,గ్రంధాలయం అభివృద్ధికి పాటుపడతాను అన్నారు.బిజెపి అభ్యర్థి బడా పారిశ్రామిక వేత్త కాబట్టి ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు ఆయనకు ఏం తెలుసని ప్రశ్నించారు. అందరు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ తాజా మాజీ చైర్మన్,వైస్ చైర్మన్ లు ఆనంద్ స్వరూప్ శెట్కార్, దారం శంకర్, కాంగ్రెస్ నాయకులు వినోద్ పాటిల్, తాహెర్ అలీ మాజీ కౌన్సిలర్ వివేకానంద, హన్మండ్లు,ముదిరాజ్ శంకర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్



**సత్యమేవజయతే నారాయణఖేడ్** పెద్ద శంకరంపేట లో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ప్రచారం నిర్వహించారు.. ఆయన వెంట పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ,పేట బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ బిజెపి నాయకులు అరుణ్ రాజ్ శేరికర్ ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సత్యమేవ జయతే



# ఆదివారం గురుకుల ప్రవేశ పరీక్షలు



**సత్య మేవజయతే సిర్గాపూర్**
సిర్గాపూర్ మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకై నిర్వహించబడుతున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఈనెల 23న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శైలజ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మా సెంటర్ లో-233 మంది మా నందు పరీక్ష రాయబోతున్న విద్యార్థులు అందరూ సిర్గాపూర్ గిరిజన గురుకుల పాఠశాల వద్దకి 23వ తేదీ ఆదివారం ఉదయం 11 నుంచి 1గంట వరకు హాల్ టికెట్, గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు), బాల్ పాయింట్ పెన్, పరీక్ష పాడ్ లతో సమయానికి సెంటర్ వద్దకు చేరుకోవాలని కోరారు

# కెనడా చరిత్రలోనే అతిపెద్ద బంగారం దోపిడీ.. పంజాబ్‌లో సూత్రధారి..!



రెండేళ్ల క్రితం సంచలనం సృష్టించిన బంగారం దోపిడీ కేసులో భారత్‌కు చెందిన సిమ్రాన్ ప్రీత్ పనేసర్ అనుమానితుడిగా ఉన్నాడు. పంజాబ్ మొహాలీలోని అతని నివాసంపై ఈడీ అధికారులు దాడులు జరిపారు. కేవలం సోదాలే కాదు.. 32 ఏళ్ల సిమ్రాన్ ప్రీత్ పనేసర్‌తో పాటు ఆయన భార్య ప్రీతిని చండీగఢ్ ఈడీ కార్యాలయంలో అధికారులు రోజంతా ప్రశ్నించారు. ఇంతకీ రెండేళ్ల క్రితం టొరంటో విమానాశ్రయంలో ఏం జరిగింది? అంత పెద్ద దొంగతనం ఎలా జరిగింది?అది 2023 ఏప్రిల్ 17.. కెనడా దేశ చరిత్రలోనే ఎప్పుడూ జరగనంత అతి పెద్ద దొంగతనం జరిగింది. అది కూడా ఏకంగా రూ. 130 కోట్లు (20 మిలియన్ కెనడియన్ డాలర్లు) విలువైన 400 కిలోల బంగారు కడ్డీలు, కరెన్సీ కట్టలు చోరీకి గురయ్యాయి. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఆ బంగారం విలువ భారత కరెన్సీలో రూ. 200 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. కెనడాలోని టొరంటో నగరంలో ఉన్న పియర్సన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఈ దొంగతనం జరిగింది. ఇది జరిగి రెండేళ్లు గడిచింది. కానీ ఇప్పుడు మళ్లీ ఈ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. ఇంత భారీ దోపిడీకి సూత్రధారిగా భావిస్తున్న వ్యక్తి సిమ్రాన్ ప్రీత్ పనేసర్ భారతీయుడు కావడం ఒక అంశమైతే.. మొహాలీ (పంజాబ్)లోని ఆయన నివాసంపై భారత దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) దాడులు జరపడంతో మళ్లీ ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేవలం సోదాలే కాదు.. 32 ఏళ్ల సిమ్రాన్ ప్రీత్ పనేసర్‌తో పాటు ఆయన భార్య ప్రీతిని చండీగఢ్ ఈడీ కార్యాలయంలో అధికారులు రోజంతా ప్రశ్నించారు. ఇంతకీ రెండేళ్ల క్రితం టొరంటో విమానాశ్రయంలో ఏం జరిగింది? అంత పెద్ద దొంగతనం ఎలా జరిగింది?2023లో స్విట్జర్లాండ్‌లో విలువైన లోహాల శుద్ధి కర్మాగారమైన వాల్కాంబి నుంచి కెనడాలోని టొరంటో-డొమినియన్ బ్యాంక్ సుమారు 400 కిలోల బంగారం తరలించే ఒప్పందం కుదిరింది. అదే ఏడాది ఏప్రిల్ నెలలో స్విస్ రిటైల్ బ్యాంక్ "రైఫీసెన్ ష్వీజ్" దాదాపు %వి%2.7 మిలియన్ల కెనడియన్ డాలర్ల కరెన్సీ, 53 కేజీల బంగారాన్ని వాంకోవర్ బులియన్ అండ్ కరెన్సీ ఎక్స్ఛేంజ్‌కు కరెన్సీని రవాణా చేయాలనుకుంది. మొత్తంగా 2 స్విట్జర్లాండ్ కంపెనీలు పెద్ద మొత్తంలో బంగారం, కరెన్సీని కెనడాకు సురక్షితంగా తరలించేందుకు బ్రింక్స్ స్విట్జర్లాండ్ లిమిటెడ్ సంస్థ, బ్రింక్స్ ఎయిర్ కెనడా సంస్థలతో ఒప్పందం చేసుకున్నాయి. వాటిని ఒక కంటైనర్‌లో భద్రపరిచి కెనడాలోని టొరంటో పియర్సన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేర్చడం వరకు సాఫీగానే సాగింది. కానీ ఆ తర్వాతే మొత్తం కథ ఊహించని మలుపు తిరిగింది.ఎకునేందుకు చాలా ముందు నుంచే వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధమయ్యాయి. 2023 ఏప్రిల్ 17 మధ్యాహ్నం గం. 3.56కు టొరంటో పియర్సన్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న ఎయిర్ కెనడా (%ూఅతీ ఝఝఝ% 881) కార్గో విమానం నుంచి బంగారం, కరెన్సీతో కూడిన కంటైనర్‌ను దించి సాయంత్రం గం. 5.50కు ఎయిర్ కెనడా హోల్డింగ్ ఫెసిలిటీ (కంటైనర్లను తాత్కాలికంగా భద్రపరిచే ప్రాంతం)కు తరలించింది. కాసేపటికే.. అంటే సరిగ్గా సాయంత్రం గం. 6:32కు ఐదు టన్నుల ట్రక్కు ఎయిర్ కెనడా కార్గో బేకు చేరుకుంది. దాని డ్రైవర్ నకిలీ షిప్పింగ్ పత్రాన్ని సమర్పించాడు. ఎయిర్ కెనడా సిబ్బంది ఫోర్క్‌లిఫ్ట్ ఉపయోగించి బంగారం, విదేశీ కరెన్సీతో కూడిన కంటైనర్‌ను ట్రక్కుపైకి ఎక్కించారు. లోడ్ చేసిన తర్వాత, ట్రక్కు హైవే 401లో పశ్చిమాన ఉన్న డిక్సన్ రోడ్‌లో ప్రయాణించి, ఆపై మిల్టన్‌కు ఉత్తరాన ఉన్న గ్రామీణ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. కొన్ని గంటల తర్వాత, బ్రింక్స్ కెనడా ట్రక్ ఆ షిప్‌మెంట్‌ను తీసుకోవడానికి వచ్చింది. ఆ ట్రక్ సిబ్బంది తమ దగ్గరున్న అసలైన షిప్పింగ్ డాక్యుమెంట్లను చూపించారు. ఎయిర్ కెనడా సిబ్బంది ఆ కంటైనర్ కోసం వెతికారు. కాసేపటి తర్వాత వారికి అసలు విషయం అర్థమైంది. నకిలీ పత్రాలతో ఆ కంటైనర్‌ను అప్పటికే తీసుకెళ్లిపోయారని గ్రహించిన సిబ్బంది విషయాన్ని కెనడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సాధారణంగా కార్గో విమానాల్లో వచ్చే సరుకును వేబిల్, ఇతర షిప్పింగ్ డాక్యుమెంట్లను చూపించి సంబంధిత వ్యాపార సంస్థలు తీసుకెళ్తుంటాయి. ఆ రకంగా అక్కడ జరిగే రోజువారీ కార్యాకలాపాలను గమనించిన ఘరానా దొంగలు.. ముందు రోజు సముద్ర ఆహార కంటైనర్ కోసం ఉపయోగించిన వేబిల్, షిప్పింగ్ డాక్యుమెంట్లలో మార్పులు చేసి.. బంగారం కంటైనర్‌ను కొట్టేశారు. కెనడా పోలీసుల దర్యాప్తులో ఈ దొంగతనానికి ప్రధాన సూత్రధారి సిమ్రాన్ ప్రీత్ పనేసర్‌గా గుర్తించారు. అతిపెద్ద బంగారు దోపిడీలో పాల్గొన్న 9 మంది అనుమానితులలో పనేసర్ ఒకరు. దొంగతనం జరిగిన వెంటనే ఆయన కెనడా వదిలి భారత్‌కు పారిపోయినట్టు కెనడియన్ రికార్డుల్లో ఉంది. కెనడా అధికారులు ఇచ్చిన సమాచారం.. దర్యాప్తులో వెల్లడైన విషయాల ఆధారంగా ఫిబ్రవరి 21 (శుక్రవారం) నాడు మొహాలీలోని సెక్టార్ 79లోని పనేసర్ ఇంట్లో ఉదయం గం. 7.00 నుంచి %జుణ% అధికారులు దాడులు ప్రారంభించారు. ఉదయం గం. 9.00 తర్వాత, పనేసర్, ఆయన భార్య ప్రీతిని చండీగఢ్ %జుణ% కార్యాలయంలో ప్రశ్నించారు. ఈడీ విచారణలో ఏం బయటపడింది అన్న విషయంపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే తాము పనేసర్ నివాసంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, పత్రాలను స్వాధీనం చేసుకున్నామని, వాటిని విశ్లేషిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. అలాగే హోషియార్‌పూర్‌లోని అతని మామ వ్యాపార సంస్థలను కూడా సోదాలు చేసినట్టు తెలిపారు.

కెనడా దర్యాప్తులో వెల్లడైన సమచారం ప్రకారం దొంగతనం జరిగిన సమయంలో పనేసర్ 'ఎయిర్ కెనడా' కార్యకలాపాల నియంత్రణ విభాగంలో తాత్కాలిక పర్యవేక్షకుడిగా ఉన్నారు. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ నగరం నుంచి వస్తున్న విమానంలో బంగారం, విదేశీ కరెన్సీతో కూడిన కంటైనర్ వస్తున్న సమాచారం పనేసర్ దగ్గర ఉంది. ఆ సమయంలో సిమ్రాన్‌ప్రీత్ పనేసర్ కెనడాలోని బ్రాంప్టన్‌లో నివసించేవాడు. దోపిడీ జరిగిన వెంటనే పనేసర్ కెనడా వదిలి భారతదేశానికి తిరిగొచ్చేశాడు. దొంగతనం జరిగిన తర్వాత సీసీటీవీలు, ఫోన్ కాల్స్, ఇతర అంశాలను పరిశీలించిన కెనడా దర్యాప్తు అధికారులు బంగారాన్ని తీసుకెళ్లే విమానం గురించే ఎక్కువగా సంభాషించినట్టు గుర్తించారు. ఆ కంటైనర్‌ను అడుగడుగునా ట్రాక్ చేస్తూ.. చివరకు తెలివిగా నకిలీ వే బిల్లులు, డాక్యుమెంట్లతో కంటైనర్‌ను ఎత్తుకెళ్లిపోయారు. ఇప్పుడు ఈడీ దాడులతో రెండేళ్ల తర్వాత వెలుగులోకి వచ్చిన ఈ ఘరానా చోరీ ఉదంతంలో తదుపరి ఎలాంటి విషయాలు బయటికొస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్.. ప్రతిభావంతులైన అమ్మాయిలకు స్కూటీలు..!



బాలికల విద్యను ప్రోత్సహించడానికి ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం పేరు రాణి లక్ష్మీ బాయి స్కూటీ పథకం. దీని కింద, ఉన్నత విద్య కోసం ఆశావహులైన బాలిక విద్యార్థులకు స్కూటీలు అందిస్తారు. ఈ పథకానికి 400 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించారు. స్కూటర్ ఇవ్వడం వల్ల అమ్మాయిలు చదువు కొనసాగించడానికి సహాయపడుతుంది.%జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఉత్తరప్రదేశ్‌లో మహిళల్లో బాలికల సంఖ్య కూడా చాలా ఎక్కువ. యూపీలోని యోగి ఆదిత్యానాథ్ ప్రభుత్వం చదువుకునే అమ్మాయిల కోసం వివిధ రకాల పథకాలను అమలు చేస్తోంది.

ఇటీవల, ఉత్తరప్రదేశ్ యోగి సర్కార్ బాలికల కోసం ఒక కొత్త పథకాన్ని ప్రకటించింది. చదువకునే బాలికలకు ఉచితంగా స్కూటీలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకం పేరు రాణి లక్ష్మీబాయి స్కూటీ పథకం, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి ప్రత్యేక బడ్జెట్‌లో రూ.400 కోట్లు కేటాయించింది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే బాలికలకు వర్తిస్తుంది. నేటికీ ఉత్తరప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి అమ్మాయిలు చాలా మంది ఉన్నారు. చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు. ఈ ప్రభుత్వ పథకం వారి చదువులను కొనసాగించడానికి సహాయపడుతుందని భావిస్తున్నారు.రాణి లక్ష్మీబాయి స్కూటీ పథకం కింద 12వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన బాలికలకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా స్కూటీలను అందించనుంది. యూపీ బోర్డుతో పాటు, సీబీఎస్ఈ బోర్డు కూడా ఇందులో ఉంటుందని ప్రభుత్వం తెలియజేసింది. "గ్రామీణ ప్రాంతాల్లో, చాలా మంది బాలికలు పాఠశాల తర్వాత ఎక్కువ దూరం ప్రయాణించాల్సి రావడం వల్ల చదువు మానేస్తున్నారు. స్కూటీల పంపిణీ వారి విద్యను కొనసాగించడానికి సహాయపడుతుంది" అని ఒక అధికారి తెలిపారు. ఇది కాకుండా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ స్కాలర్‌షిప్ పథకం కింద ఉన్నత విద్యా శాఖ రూ. 2 కోట్లు ఇచ్చింది. ప్రతి సంవత్సరం, ఐదుగురు ప్రతిభావంతులైన బాలికలు విదేశాలలో చదువుకునే అవకాశం కల్పిస్తోంది. చదువుకునే సామర్థ్యం ఉన్న బాలిక విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. దీంతో పాటు, బాలికా విద్యను ప్రోత్సహించడానికి, సహ-విద్యా వ్యవస్థతో పాటు, బాలికల హాస్టళ్ల నిర్మాణం, బాలికల సాధికారత, మీనా మంచ్, ఆత్మరక్షణ శిక్షణ, సున్నితత్వం వంటి కార్యకలాపాలు అమలు చేస్తోంది యోగి సర్కార్. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని 12 జిల్లాల్లో రెసిడెన్షియల్ స్కూల్ పథకం అమలులో ఉంది. ప్రతి పాఠశాలలో 100 మంది బాలురు, 100 మంది బాలికలను చేర్చుకునే అవకాశం ఉంది.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై సీఎం రేవంత్ సమీక్ష



**సత్యమేవ జయతె - హైదరాబాద్** హైదరాబాద్ : ఎఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సాగునీటిశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఎస్-ఎల్‌బీసీ ప్రమాదం ఘటన, ప్రస్తుత పరిస్థితిపై పూర్తి వివరాలను సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తమ్ వివరించారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని రేవంత్‌రెడ్డి సూచించారు. గాయపడ్డ వారి పరిస్థితిని ఆరా తీశారు. సీఎం గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్ఆర్డీఎఫ్ బృందాలు ప్రమాద స్థలికి చేరుకోనున్నాయని సీఎంకు వివరించిన మంత్రి ఉత్తమ్ సహాయక చర్యలు చేపట్టే విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


## 20 ఏళ్లకు పైబడిన వాహనాల రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఛార్జీలను భారీగా పెంచాలని కేంద్రం



భావిస్తోంది. వాహన కాలుష్యం తగ్గించే చర్యల్లో భాగంగా 20 ఏళ్లు పైబడిన టూ వీలర్ కోసం ₹2వేలు, త్రీ వీలర్ కోసం ₹5వేలు, కార్లు ₹10వేలు, మీడియం ప్యాసింజర్/గూడ్స్ వాహనాలకు ₹25వేలు, హెవీ వెహికల్స్కు ₹36వేలు వసూలు చేయనుంది. అలాగే 15 ఏళ్లు పైబడిన మీడియం ప్యాసింజర్ వాహనాలకు ₹12వేలు, హెవీ వాటికి ₹18,000 వసూలుకు ప్రతిపాదించింది.

## విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయులు సస్పెండ్






**సత్యమేవ జయతే మనూర్** కంగ్టిలో గల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల వసతి గృహంలో విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కంగ్టి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులతో వంటలు చేసిన వార్తలు వెలువబడడంతో వెంటనే కలెక్టర్ నారాయణఖేడ్ ఆర్. డి.ఓ. అశోక్ చక్రవర్తిని విచారణకు ఆదేశించారు.

## ఔదాపూర్ జాతర ముగింపు వేడుకలలో మోకాళ్లపై నడిచిన మచ్చేందర్ మహారాజ్



**సత్యమేవజయతే-నాగల్ గిద్ద** నాగల్గిద్ద మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామంలో ఎల్లాలింగేశ్వర ఆశ్రమంలో వైభవంగా నిర్వహించిన జాతర ఉత్సవాలు .ఈరోజు చివరి రోజు కావడంతో మచ్చేందర్ మహారాజ్ మోకాళ్ల పై నడుచుకుంటూ గట్టు మీద ఉన్న మహాదేశ్వర దేవస్థానానికి వెళ్లారు. ఈ జాతర ప్రతి సంవత్సరం లాగే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఎల్లాలింగేశ్వర మచ్చేందర్ మహారాజ్ జాతర నేటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది ఈ జాతరకు తెలంగాణ, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ జాతరకు ముఖ్యఅతిథిగా బీదర్ ఎంపీ సాగర్ కంద్రే, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, విజయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**సత్యమేవజయతే నారాయణఖేడ్**కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి రాములు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,%జ్ఞుఖఎం% వైస్ చైర్మన్ రామ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,నాయకులు రాములు, చాకలి పీరయ్య,హన్మాండ్లు,మల్లేశం,యాదుల్ల, లక్ష్మా గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎడిటోరియల్

# సంకీర్ణం నరేంద్రుడికి కత్తిమీద సామే!

కేంద్రంలో ఈసారి బిజెపి నాయకత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. వాస్తవానికి కమలం పార్టీకి సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం కొత్త కాదు. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాడటం అందరూ చూశారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని కూడా అద్భుతంగా నడిపారన్న పేరు వాజ్‌పేయి తెచ్చుకున్నారు. అయితే నరేంద్ర మోడీకి సంకీర్ణ ప్రభుత్వం పూర్తిగా కొత్త. సంకీర్ణ ప్రభుత్వంలో తప్పకుండా కొన్ని ఒడిదుడుకులు, ఒత్తిళ్లు ఉండి తీరతాయి. ఈ ఒడిదుడుకులు, ఒత్తిళ్లను నరేంద్ర మోడీ భరించకతప్పదు. అవసరమైతే పాత నిర్ణయాలపై పునరాలోచన కూడా నరేంద్ర మోడీ చేయక తప్పదు.తాజా లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపి పార్టీ నాయకులకు షాక్ ఇచ్చాయి. ఇందుకు ప్రధాన కారణం కమలం పార్టీకి స్వంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతటి సీట్లు రాకపోవడమే. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు రావాలి. అయితే కమలం పార్టీ 240 సీట్లు దాటలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు అనివార్యంగా ఎన్‌డిఎ కూటమిలోని భాగస్వామ్య పక్షాలపై ఆధారపడక తప్పని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ, నితీశ్ కుమార్ ఆధ్వర్యంలోని జెడి(యు) పై కమలం పార్టీ ఆధారపడక తప్పడంలేదు. 2001లో నరేంద్ర మోడీ తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తరువాత రాజకీయంగా ఆయన ఇక వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2001 నుంచి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని భారతీయ జనతా పార్టీ తనకు తాను స్వంతంగా మెజారిటీ సాధించడంలో ఏ ఎన్నికల్లోనూ విఫలం కాలేదు. 2014 అలాగే 2019 లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో కమలం పార్టీ స్వంతంగా మ్యాజిక్ ఫిగర్ సాధించింది. అయితే నరేంద్ర మోడీ హవాకు తాజా లోక్‌సభ ఎన్నికలే బ్రేకులు వేశాయి.త్వరలో మోడీ ఆధ్వర్యంలో ఏర్పడబోయే ప్రభుత్వం ఒక పార్టీ లేదా ఒక నాయకుడితో నడిచేది కాదు. ఎన్‌డిఎ కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల మద్దతుతో నడవాల్సిన అనివార్య పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. దీంతో తప్పకుండా కొన్ని ఒడిదుడుకులు, ఒత్తిళ్లు ఉండి తీరతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే భాగస్వామ్య పక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, సదరు ప్రభుత్వాన్ని విజయవంతంగా నడపడానికి అవసరమైన నైపుణ్యాల విషయంలో నరేంద్ర మోడీ ఈసారి అగ్నిపరీక్ష ఎదుర్కోబోతున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో గతంలో భారతీయ జనతా పార్టీ ఘన విజయాలను స్వంతం చేసుకున్న సందర్భాల్లో సదరు గెలుపునకు కారణాలు ఆయన రాజకీయ చాతుర్యం, నైపుణ్యమేనన్న ప్రచారం ఉధృతంగా సాగింది. లక్ష్య సాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఆయన ఎదుర్కొంటారన్న పేరు మోడీ తెచ్చుకున్నారు. అయితే గత పదేళ్లుగా నరేంద్ర మోడీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భాగస్వామ్య పక్షాలు ఒత్తిడి తీసుకువస్తే సదరు నిర్ణయాలపై పునరాలోచన చేయవచ్చు.వసరమైతే నరేంద్ర మోడీ వెనక్కి తగ్గవచ్చు. సంకీర్ణ ప్రభుత్వంలో ఇవన్నీ సాధారణ విషయాలే. గత పదేళ్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక విధానాలు పేదలకు, అలాగే సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఏమాత్రం అనుకూలం లేవన్నది అందరి మాట. 2014 నుంచి సంపద, ఆదాయాల్లో పెద్ద ఎత్తున అసమానతలు పెరిగాయి. నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరిగింది. యువతకు టెంపరరీగా సైన్యంలో ఉద్యోగాలు ఇవ్వడానికి అగ్నిపథ్ పథకం తీసుకువచ్చింది నరేంద్ర మోడీ సర్కార్. నిరుద్యోగ సమస్య పట్ల కేంద్ర ప్రభుత్వ ఉదాసీనతకు ఉదాహరణే అగ్నిపథ్ పథకం. పేద వర్గాలకు ఐదు కిలోల ఉచిత రేషన్ ఇస్తే చాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాలు భావించాయి. అయితే ప్రజలు తమకు ఉద్యోగాలు కావాలని అడిగారు. చదువుకున్న యువతకు కొలువులు కల్పించాలని కోరారు. అయితే జనం ఆవేదనను మోడీ సర్కార్ పట్టించుకోలేదు. అంతేకాదు నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకాయి.జిఎస్‌టి విధానంతో రాష్ట్రాల ఆదాయం తగ్గింది. అన్నదాతల సమస్యలను బిజెపి ప్రభుత్వాలు గాలి కొదిలేశాయన్న విమర్శలు మిన్నంటాయి. దేశవ్యాప్తంగా రైతులు ఎన్ని ఆందోళనలు చేసినప్పటికీ మద్దతు ధరకు ఇప్పటివరకు చట్టబద్ధత కల్పించలేదు. నరేంద్ర మోడీ ఈసారి ఎన్నికల ప్రచారంలో గత పదేళ్లకాలంలో తమ ప్రభుత్వాలు చేపట్టిన ప్రజా ప్రయోజన కార్యక్రమాల గురించి ఎక్కడా చెప్పలేదు. అంతేకాదు రాబోయే ఐదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి తాము నిర్దేశించుకున్న లక్ష్యాల గురించి కూడా ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు. ముస్లిం వ్యతిరేక ప్రచారమే తమకు ఓట్ల వర్షం కురిపిస్తుందని నరేంద్ర మోడీ బలంగా నమ్మారు. అదే నమ్మకంతో ఆయన ముందుకెళ్లారు. అయితే ముస్లిం వ్యతిరేకత ఎక్కడా వర్క్ అవుట్ కాలేదు. కిందటిసారి ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి 79 సీట్లు ఇచ్చిన ఉత్తరప్రదేశ్‌లోనూ ముస్లిం వ్యతిరేక అంశం ఓట్లు రాల్చలేకపోయింది. పైపెచ్చు బలహీన వర్గాలు సమాజ్‌వాదీ పార్టీ వైపు పోలరైజ్ అయ్యాయి. అంతిమంగా ఉత్తరప్రదేశ్‌లో బిజెపి సీట్లు గణనీయంగా తగ్గిపోయాయి.

# నేరచరితులకేదీ అడ్డుకట్ట?



ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన ఇండియాలో ఎన్నికలు రానురాను ప్రహసనంగా మారుతున్నాయి. అంగబలం, అర్థబలం ఉన్నవారే తప్ప పేదలు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే పరిస్థితి మృగ్యమైపోతోంది. సమాజంలో గౌరవ ప్రతిష్ఠలు, మంచితనం, మానవత్వం, పదుగురికీ సాయం చేసే ఉన్నతగుణం.. ఇత్యాది మంచి లక్షణాలు ఉంటే చాలు, ఒకప్పుడు ఇట్టే గెలిచేవారు. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. మంచిగుణాలు ఉన్నా లేకున్నా, ధారాళంగా ఖర్చుచేసే స్థోమత, ఎప్పుడూ వెన్నంటి ఉండే అనుచరగణం ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హతలుగా మారాయి. చట్టసభలకు ఎన్నికయ్యే వ్యక్తి సకల గుణాభిరాముడై ఉండాలనీ, పదిమందికీ మార్గదర్శకుడిగా నిలవాలనీ ఒకప్పుడు భావించేవారు. ఇప్పుడు దీనికీ నిర్వచనం మారిపోయింది.హత్యలు, మానభంగాలు, ఇతర నేరపూరిత చర్యలతో సంబంధం ఉండి, కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా నిస్సంకోచంగా పోటీ చేస్తున్నారు.. చట్టసభలకు ఎన్నికవుతున్నారు. కొత్తగా కొలువు తీరనున్న 18వ లోక్‌సభకు ఎన్నికైన 543 మంది సభ్యులలో దాదాపు సగం మంది.. 251మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) పేర్కొనడం ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి నేరచరిత గలవారు గత లోక్ సభ లో 233 మంది ఉంటే, ఈ దఫా ఈ సంఖ్య మరికాస్త పెరగడం గమనార్హం. తాజాగా గెలిచిన లోక్‌సభ సభ్యులలో ఇద్దరిపై అత్యాచారం కేసులు, నలుగురు కిడ్నాపింగ్ కేసులలో నిందితులు కావడం గమనార్హం. కేవలం నేరచరిత గలవారే కాదు, ఈసారి ఎన్నికైనవారిలో 504 మంది కోట్లకు పడగలెత్తినవారేనట. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా అందరికీ సమానావకాశాలు కల్పించేందుకు అభ్యర్థులు ఎన్నికల్లో చేసే ఖర్చుపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించినా ఆచరణలో అది అపహాస్యం పాలవుతోంది.స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో లోక్‌సభ అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితి రూ. 25 వేలు కాగా, ప్రస్తుతం అది రూ. 95 లక్షలకు చేరింది. ఈ ఖర్చుకు పరిమితమై ప్రచారపర్వాన్ని కొనసాగించి, విజయావకాశాలు అందుకునే అభ్యర్థులు ఉంటారా అనేది సందేహమే. గడచిన లోక్‌సభలో ఆర్థిక మంత్రిగా సేవలందించిన నిర్మలా సీతారామన్ ఇటీవల ఒక సందర్భంలో.. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వద్ద డబ్బు లేదని తేల్చి చెప్పారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సుమారు 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాయని ఓ స్వచ్ఛంద సంస్థ జరిపిన పరిశీలనలో తేలడం డబ్బుకు, ఎన్నికలకు అవినాభావ సంబంధం ఉన్నదని తేటతెల్లం చేస్తోంది. ఎన్నికల సమయంలో అభ్యర్థుల తరఫున డబ్బు పంచిపెడుతూ పట్టుబడితే, ఐపిసి సెక్షన్ 171 ప్రకారం ఏడాది వరకూ జైలు శిక్షపడే అవకాశం ఉంటుంది. కానీ, ఏ అభ్యర్థి తరఫున డబ్బు పంచుతున్నారో, ఆ అభ్యర్థిపై కూడా కేసు పెడితేనే ఈ అరాచకానికి అడ్డుకట్టపడే అవకాశం ఉంటుంది. కానీ, చట్టంలో ఇలాంటి నిబంధన ఉన్నట్లు కనిపించదు.ట్టసభల్లో నేరచరితులు అడుగుపెట్టకుండా ఉండాలనే సదుద్దేశంతో రూపొందిన ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8 (3) ప్రకారం ఒక వ్యక్తి నేరం చేసినట్లు నిర్ధారణై, రెండేళ్లకు పైబడి శిక్ష పడితే సదరు వ్యక్తి జైలు నుంచి విడుదలైన తేదీ నుంచి ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడవుతాడు. అయితే చట్టం కట్టుదిట్టంగా ఉన్నా, సత్వర న్యాయం అందడంలో ఏళ్లూపూళ్లూ పడుతున్న నేపథ్యంలో, నేరాలు చేసినా 'శిక్ష పడినప్పుడు చూద్దాంలే' అనే ధోరణిలో నిస్సిగ్గుగా చట్టసభలకు పోటీ చేసే ప్రబుద్ధులు ఎక్కువయ్యారు. ఈ లోపాన్ని నివారించేందుకు ఎంపిలు,
ఎంఎల్‌ఎలపై నమోదైన కేసులపై వేగిరం విచారణ జరిపేందుకు వీలుగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలంటూ ఏడేళ్ల కిందట సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.
చట్టసభలలోకి నేర చరితులు అడుగుపెట్టకుండా అడ్డుకునే పని ఒక్క రాజ్యాంగ సంస్థలకు మాత్రమే అప్పగిస్తే చాలదు, అమూల్యమైన తమ ఓటు హక్కు ద్వారా వారిని చట్టసభలకు పంపిస్తున్న ప్రజలకూ ఇందులో భాగస్వామ్యం ఉంది. సామ దాన భేద దండోపాయాలతో ఎన్నికల్లో నెగ్గాలని ఆశించే రాజకీయ నాయకులు విసిరే తాయిలాలకు ఆశపడే అమాయక జనంలో మార్పు రావాలి. వివేకంతో, విచక్షణతో ఓటు వేసి, నేరచరితులు అడుగుపెట్టకుండా చట్టసభలను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ఓటర్లపైనా ఉంది.

# తెల్లోళ్లపైకి తొలి ఆదివాసీ బాణం



బిర్సాముండాని ఒక సైంటిస్టుగా చూడాలని కోరికతో తండ్రి నాటి బీహార్‌లోని చోటానాగ్ పూర్ సమీపంలోని 'ఉలిహటు' క్రిస్టియన్ మిషనరీ స్కూల్లో చేర్పించాడు. ఆ బడిలో చదవాలంటే క్రైస్తవుడిగా మారాలనే నిబంధన ఉండటంతో తండ్రి ముండాకి కూడా మతం మార్చి రికార్డుల్లో బిర్సా డేవిడ్‌గా నమోదు చేశారు. ఒకరోజు హాస్టల్ సిబ్బంది వండిన పశువుల మాంసాన్ని భుజిం చనని తిరస్కరించాడు. అప్పట్లో క్రిస్టియన్ మిషనరీలు చేసే మోసాలను బాల్యంలోనే పసిగట్టిన బిర్సా ముండా తిరిగి హిందూ మతాన్ని స్వీకరించాడు. జీవి తంలో మొదటి ఆందోళనను క్రిస్టియన్ మిషనరీల ఆగడాలపైనే ప్రకటించాడు. భారతదేశంలోని ఆదివాసీ ప్రజల తొలిపోరాట స్ఫూర్తి ప్రదాత బిర్సాముండా. బ్రిటీష్ పాలనను వ్యతిరేకించిన బిర్సా తొలి 'స్వయం పాలన' నినాదం ఆయనసొంతం. బిర్సాముండా పోరాట జీవన గమనం(18751900) కాగా తెలంగాణలో నైజాం నవాబులను ఎదురించిన కుమ్రంభీం పోరాట జీవన కాలం (1901 -1940)లో సమీప సారూప్యత కన్పిస్తుంది.ఇద్దరి పోరాట పంథా పరాయి పాలనను ధిక్కరించే 'స్వయం పాలన' నినాదం ఒక్కటే. బిర్సాముండా ఈశాన్య రాష్ట్రాలలో ఆంగ్లేయులపై రణభేరి మ్రోగిస్తే, కుమ్రంభీం తెలంగాణలో నైజాములు, రజాకార్లపై తుడుం మ్రోగించాడు.ఆనాటి ఆదివాసీ పోరాట వీరుల చరిత్రను, విజయ గాథలను స్వతంత్ర భారతదేశం ఇప్పుడిప్పుడే గుర్తింపు తెస్తోంది. 2021 నుండి బిర్సాముండా జయంతిని జనజాతీయ గౌరవ దినోత్సవంగా గుర్తించడంతో 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇన్నేళ్ళకైనా ఒక గిరిజన ఆదివాసీ యోధునికి గౌరవం దక్కడం హర్షించదగినదే.శంలోని ఆదిమ అణగారిన వర్గాలకు పోరాట భావాలను రగిలించిన తొలి వ్యక్తి బిర్సాముండా. బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా బీహార్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమర శంఖం పూరించాడు. తెల్లోళ్లను తరిమేయటమే జీవిత లక్ష్యంగా బీహార్ గిరిజన ప్రాంతంలోని దోమారి కొండల్లో 18861894 మధ్య విప్లవం నడిపాడు. ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు ఉలిహటులో 1875 నవంబర్ 15న పుట్టిన ఈ యోధుడు భూమి కోసం, భుక్తి కోసం, ఆదివాసీల అటవీ హక్కుల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించాడు. బిర్సా ముండా ఆదివాసీల ప్రయోజనాల కోసం శ్రమిస్తూనే పేదరికంతో బాధపడుతున్న వర్గాలను ఆదుకోవటానికి శక్తి మేరకు కృషి చేశాడు. ఆరోగ్యం బాగాలేని స్థానికులకు ప్రకృతి వైద్యం అందించాడు. బీహార్, చత్తీస్‌గఢ్ ప్రజలకు బిర్సా సేవా గుణం సాక్షాత్తూ భగవత్ స్వరూపమే. ఇండియాలో ఇతర మతాలు బలోపేతం కావటాన్ని జీర్ణించుకోలేకపోయిన బ్రిటిష్ పాలకులు బిర్సాముండాని ఛోటానాగ్పూర్ ప్రాంతంలో 1895 ఆగస్టు 25న అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు.జైలు నుంచి బయటకు వచ్చాక బిర్సా ముండా తన తెగ ప్రజలకు నైతిక విలువలను, హిందూ మతాన్ని ఆచరించాల్సిన అవసరాన్ని వివరించాడు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని సూచించాడు. స్వయంగా నుదుటన బొట్టు పెట్టుకొని, వీపున జంధ్యం ధరించాడు. ఆ రోజుల్లో తెల్లోళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములకు పన్నులు విధించేవారు. వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా మార్చేవారు. దీంతో చాలా మంది ప్రజలు అస్సాంలోని తేయాకు తోటల్లో కూలి పనుల కోసం వలసవెళ్లేవారు. దీన్ని గమనించిన బిర్సా ముండా వనజీవులందరినీ సమావేశపరిచి, బ్రిటిష్‌వాళ్ల కప్పాలపై తిరుగుబాటు జెండా ఎగరేశాడు. తెల్లోళ్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చాడు. అనుచరులతో కలిసి బాణాలు ధరించి 1899 డిసెంబర్ 24న భారీ 'ఉల్ గులాన్' (తిరుగుబాటు ర్యాలీ) నిర్వహించాడు. హిందువులతోపాటు ముస్లింలు కూడా ఆయన నాయకత్వానికి మద్దతు తెలిపి వెంట నడిచారు. ఇదంతా నూనూగు మీసాల యువకుడిగా ఉన్నప్పుడే బిర్సా సాహసించాడు.ఈ చర్యలను గమనించిన బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేసి 1900 సంవత్సరం ఫిబ్రవరి 3న బంధించి రాంచీ జైలుకు తరలించింది. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా విషప్రయోగం చేసి బలితీసుకుంది. దీంతో.. పట్టుమని పాతికేళ్లు కూడా నిండని వయసులోనే దేశాన్ని పరాయి పాలన నుంచి విడిపించటం కోసం పరితపించిన ఒక ఆశాజ్యోతి బందిఖానాలో నాలుగు గోడల మధ్య 1900 జూన్ 9న ఆరిపోయింది. అనంతర కాలంలో బిర్సా స్ఫూర్తితో ముండా, ఒరియాన్, సంతాల్ తెగలు హక్కులను సాధించుకున్నాయి. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయం పాలనాధికారం రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ద్వారా లభించింది. తర్వాత వందేళ్లకు (2000) నవంబర్ 15న ఆయన జయంతి నాడే దేశంలో 28వ రాష్ట్రంగా జార□ండ్ కూడా ఏర్పడింది. జారండ్ రాజధాని రాంచీలో బిర్సాముండా పేరిట ఒక యూనివర్సిటీని, విమానాశ్రయానికి పేరును, ఇతర ప్రభుత్వ సంస్థలను నెలకొల్పింది. బిర్సా ముండా నాటి బీహార్‌లోని దొమారీ హిల్స్ నుండి తన పోరాటాన్ని అప్పటి బ్రిటిష్ పాలకులపై యుద్ధం ప్రకటించాడు. దీంతో బిర్సా ముండా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఇక్కడి కొండల్లో ఓ స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసి స్మరించుకుంటున్నారు.

# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మమానసపుత్రులలో ఒకడుడు.
ఇతని పుత్రుఉడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన భృగువు బ్రహ్మ హృథయ స్థానం నుండి జన్మించెను
ఇదికాక ఇతనికి ఖ్యాతివలన ధాత, విధాత అని ఇరువురు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుఉడు, విధాతకు ప్రాణుఉడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుఉడు. వేదశిరుని కొడుకు ఉశేనస్సు. మృకండుని కొడుకు మార్కండేయుఉడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యారుఇతఉడు భాగీరథీ దక్షిణతీరమున మహాపద్మము అనియెడు పురమునందు ఉండెనుఅతని భార్య పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్ళొస్తాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహొత్రానికి అవసరమిన సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హొమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవున్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు యోచించి
చివరికి నిజమ చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు.
పులోముడు ఆమెను పెళ్ళి కాకముందు ప్రేమిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను చెరబట్టాలని నిశ్చయించి
పేద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోమున్ని చూడగానె, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగిందంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగుగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని పలుకగా భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకునివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తెసుకెళ్ళలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హొమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి "ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకునివే,
కానీ నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తూండు" అని చెప్పగా అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేక మక్షరం!
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయం!!
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవగతమవుతున్నది
తన తపఃశక్తిచే తన పాదమునఒక నేత్రం మొలిచేలా చేసుకున్నమహా విశిష్టత కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
ఆందువల్ల త్రిమూర్తులను పరీక్ష జేయగల కార్యమాయన మాత్రమే నిర్వర్తింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపినచో పని చక్కబడును" అని ఏకీభవించిన వారయి వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై బెట్టిన దుష్కర కార్యసాధనకై వారి వద్ద శెలవు గైకొని వెడలినాడు..
నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరికాక్ష గోవిందాబీ
గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువ్కైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్టాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

### ఇంద్రకీలాద్రి స్థలపురాణం

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడ్కైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీక ృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

### దర్శన సమయాలు

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.


ఆలుంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహొమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.
దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు క ృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో క ృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.
అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.
రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్త ృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ-ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగ ృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# రాశిఫలాలు




**మేషం...**
నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. రుణబాధలు తొలగిపోతాయి. ధైర్యసాహసాలతో ముందుకువెళ్తారు.

**వృషభం...**
వృత్తిలో ఇబ్బందులను అధిగమిస్తారు. ఇతరులకు ఇబ్బందిని కలుగజేసే పనులను మానుకోవాల్సి వస్తుంది. మీరు చేసే ప్రతిపనిలో వ్యతిరేక ఫలితాలు కలుగకుండా జాగ్రత్త అవసరం. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ధైర్యసాహసాలతో నూతనకార్యాలు ప్రారంభిస్తారు.

**మిథునం...**
గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం..**
కీర్తి, ప్రతిష్ఠలు అధికమవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. శుభకార్యప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందంగా ఉంటారు. ప్రతయ్న కార్యాలన్నింటిలో సఫలీకృతులవుతారు.

**సింహం..**
పక్కదోవ పట్టించేవారి మాటలు వినకూడదు. క్రీడాకారులకు, రాజకీయరంగాల్లోని వారికి మానసిక ఆందోళన తప్పదు. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరాస్తుల విషయంలో మిక్కిలి జాగ్రత్త అవసరం. నూతన కార్యాలు వాయిదావేసుకోవడం మంచిది.

**కన్య...**
కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్తవహించడం అవసరం. నూతన కార్యాలకు ఆటంకాలు ఏర్పడతాయి. ఇతరులకు హానితలపెట్టే కార్యాలకు దూరంగా ఉంటారు.

**తుల..**
విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. కుటుంబ కలహాలకు దూరంగా ఉంటే మేలు. ఆరోగ్యం గురించి జాగ్రత్తపడటం మంచిది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. డబ్బును పొదుపుగా వాడుతారు.

**వృశ్చికం...**
నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. వినోదాల్లో పాల్గొంటారు. చర్చలు, సదస్సులు మిమ్మల్ని ఆకర్షిస్తాయి. మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు...**
పిల్లలవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. అధికారులతో గౌరవింపబడుతారు. పట్టుదలతో కొన్ని కార్యాలు పూర్తిచేసుకుంటారు. అనారోగ్య బాధలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయడం మంచిది. నూతన వ్యక్తులు పరిచయమవుతారు.

**మకరం...**
ఆకస్మిక ధనలాభం ఉంటుంది. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కీర్తి, ప్రతిష్ఠలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ఇతరులకు ఉపకారం చేయడానికి వెనుకాడరు. రుణబాధలు తొలగిపోతాయి. శత్రుబాధలు ఉండవు.

**కుంభం...**
బంధు, మిత్ర విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. మానసిక ఆందోళన అధికమవుతుంది. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. అనవసర నిందలతో అపకీర్తి వస్తుంది. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. నూతన కార్యాలకు ప్రణాళికలు వేస్తారు.

**మీనం...**
ధనచింత ఉండదు. సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. బంధు, మిత్రులతో సరదాగా గడుపుతారు. ప్రయాణాల వల్ల లాభం చేకూరుతుంది. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. అన్నివిధాలా సుఖాన్ని పొందుతారు.

## సండే బిగ్ డే..! దాయాది దేశాల పోరులో

# ‘ఛాంపియన్స్’ ఎవరు..?









భారత్ చివరగా పాకిస్థాన్ లో 2008 ఆసియా కప్ ఆడింది. 2009లో ముంబై లో ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పటి నుంచి భారత్.. పాక్ వెళ్లడం లేదు. పాక్ ను కూడా భారత్ ఆహ్వానించడం లేదు. తటస్థ వేదికలపైనే తలపడుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ వేదికగా మరోసారి సమరానికి సిద్ధమయ్యాయి. ఈ ఆదివారం మధ్యాహ్నం నుంచి అప్రకటిత కర్ఫ్యూ నడవబోతోంది. హైదరాబాద్‌లోనో, తెలుగు రాష్ట్రాల్లోనో కాదు.. యావత్ దేశంలోనూ ఇదే పరిస్థితి ఉండబోతోంది.

ఎన్ని ముఖ్యమైన పనులున్నా.. ఆదివారం మధ్యాహ్నంలోపే చూసుకోండి. వీలైతే వాయిదా వేసుకోండి. సండేనే కదా లేట్‌గా లేద్దాం అని ప్లాన్ చేసుకుని ఉంటారేమో..! సరే.. అది మీ ఇష్టం. ఉదయాన్నే టిఫిన్ తిన్నా తినకపోయినా ఫర్వాలేదు గానీ.. మధ్యాహ్నం 12, ఒంటిగంట కల్లా భోంచేసేయండి. కాస్త గట్టిగానే తినేయండి. అవసరమైతే.. కావాల్సినన్ని స్నాక్స్ తెచ్చిపెట్టుకోండి. మాటిమాటికీ వంట గదిలోకి వెళ్లాల్సిన అవసరం లేకుండా వాటర్ క్యాన్‌నే మీ పక్కన పెట్టుకోండి. వీలైతే.. మజ్జిగో, అప్పుడప్పుడు తాగేందుకు కూల్‌డ్రింక్స్ ప్లాన్ చేయండి. ఫోన్లు సైలెంట్‌లో పెట్టండి, వీలైతే స్విచ్ ఆఫ్ చేయండి. సరిగ్గా మధ్యాహ్నం ఒకటిన్నరకల్లా రెడీ అయిపోండి.ఆదివారం కదా సరదాగా అలా బయటికెళ్దాం అనేం ప్లాన్ చేయకండే..! ఈ ఆదివారం మధ్యాహ్నం నుంచి అప్రకటిత కర్ఫ్యూ నడవబోతోంది. హైదరాబాద్‌లోనో, తెలుగు రాష్ట్రాల్లోనో కాదు.. యావత్ దేశంలోనూ ఇదే పరిస్థితి ఉండబోతోంది. బయటికెళ్లినా ఏమంత సందడి ఉండదు. ఇంకా కారణం ఏంటో చెప్పాలంటారా. మీ అందరికీ తెలుసుగా..! ఆల్రెడీ ఎవరి ప్రిపరేషన్‌లో వాళ్లు ఉండే ఉంటారుగా..! చాలాకాలం తరువాత దాయాదుల మధ్య జరుగుతున్న మోస్ట్ ఎవెయిటింగ్ హైఓల్టేజ్ మ్యాచ్..! చూడకపోతే ఎలా ఎవరైనా..!

### మ్యాచ్ యాడ్ రెవెన్యూ ఎంత?

భారత్‌లో క్రికెట్ అంటే ఎంత పిచ్చో అందరికీ తెలుసు. పర్టిక్యులర్‌గా ఇలాంటి మ్యాచ్ అంటే.. వెర్రి. ప్రపంచానికి ఈ విషయం తెలుసు. అందుకే.. ఈ ఈవెంట్‌ను బాగా క్యాష్ చేసుకుంటున్నారు. ఒక్క సెకన్ యాడ్‌కు 5 లక్షలట..! మినిమం 10 సెకన్లు యాడ్ ఇవ్వాలి ఏ కంపెనీ అయినా. ఈ లెక్కన 10 సెకన్ల ప్రకటనకు 50 లక్షలు ఛార్జ్ చేస్తారట. అట్లుంటది భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ అంటే. ఇక బెట్టింగ్ రాయుళ్లైతే.. సర్వం సిద్ధం చేసుకున్నారు. బంతి బంతికి బెట్టింగ్ నడవబోతోంది. ప్రతి బౌండరీకి, ప్రతి వికెట్‌కు లక్షల రూపాయల జూదం జరగబోతోంది. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ ఎంత యాడ్ రెవెన్యూ జనరేట్ చేయబోతోంది, ఎంత బెట్టింగ్ జరగబోతోంది, ఎన్ని కోట్ల మంది వీక్షించబోతున్నారు? ఎలాంటి రికార్డ్స్ బద్దలుకాబోతున్నాయి, విజయావకాశాలు ఎవరికెలా ఉన్నాయి, ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌లలో ఎవరికి ఎడ్జ్ ఉంది.. ఈ డిటైల్స్ అన్నీ తెలుసుకుందాం..!

మ్యాచ్ కూడా అలా ప్లాన్ చేసిందే..!

ఓవైపు.. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్.. పైగా ఆదివారం. భలే కలిసొచ్చింది అనుకుంటారు చాలా మంది. వాస్తవమేంటంటే.. ఇలాంటి మ్యాచ్‌లు ఆదివారమే జరిగేలా షెడ్యూల్ చేస్తారు. వరల్డ్ కప్, ఛాంపియన్‌షిప్ లాంటి ఐసీసీ సిరీస్‌లలో భారత్ మ్యాచ్‌ను కావాలనే సండే రోజు ఫిక్స్ చేస్తారు. భారతదేశంలో క్రికెట్‌కు ఉండే క్రేజ్ తెలుసు కాబట్టి.. యాడ్ రెవెన్యూతో పాటు వ్యూయర్‌షిప్ పెంచుకోడానికి అలా ప్లాన్ చేస్తారు. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కూడా అలా ప్లాన్ చేసిందే..! ఈ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతోంది. ఆ స్టేడియం కెపాసిటీ 25వేలు.

జస్ట్ గంటలోనే హౌస్‌ఫుల్ బోర్డ్!

ఫిబ్రవరి 23వ తేదీ జరిగే మ్యాచ్‌కు ఫిబ్రవరి 3వ తేదీనే టికెట్స్ సేల్‌కు పెట్టారు. ఆశ్చర్యమేంటంటే జస్ట్ గంటలోనే టికెట్స్ అన్నీ అమ్ముడుపోయాయి. 25వేల సీట్ కెపాసిటీ ఉంటే.. టికెట్ కొనడానికి ఎంత మంది వచ్చారో తెలుసా. లక్షా 50వేల మంది. దాదాపు 3 గంటలకు పైగా లైన్‌లో నిల్చుంటే.. విత్ ఇన్ మినిట్స్‌లో టికెట్లన్నీ అయిపోయాయి. గంటకే హౌస్‌ఫుల్ బోర్డ్ పెట్టేసరికి.. నిరాశపడుతూ ఎంతమంది ట్వీట్స్ చేశారో ఆనాడు. పోనీ.. టికెట్ రేట్లు తక్కువా అంటే.. అదేం కాదు. దుబాయ్ గ్రౌండ్‌లో ఒక్కో జనరల్ టికెట్ కాస్ట్ 136 డాలర్లు. అంటే, అక్షరాల 12వేల రూపాయలు. ఇక ప్రీమియం టికెట్ 272 డాలర్లు, పెవిలియన్ 340 డాలర్లు, ప్లాటినమ్ టికెట్ 544 డాలర్లు. అదే.. లాంజ్ అయితే ఏకంగా లక్షా 20వేల రూపాయలుగా ఉంది. రేట్లు చాలా ఎక్కువే అయినప్పటికీ.. ఎవరూ తగ్గలేదు. ఎంత రేట్ అయినా ఫర్వాలేదని.. అన్ని టికెట్లూ కొనేశారు.

### 30 ఏళ్ల తరువాత గ్రాండ్ ఈవెంట్

ఒక్కసారి ఈ టాపిక్ నుంచి కాస్త బయటికి వద్దాం. చెప్పుకోవాల్సిన అవసరం కూడా ఉందిక్కడ. దాదాపు 30 ఏళ్ల తరువాత పాకిస్తాన్‌లో ఇలాంటి ఇంటర్నేషనల్ ఈవెంట్ జరుగుతోంది. 1996 తరువాత జరుగుతున్న ఓ గ్రాండ్ ఈవెంట్ ఇది. 2009లో శ్రీలంక జట్టు పాకిస్తాన్ టూర్ వెళ్లినప్పుడు టెర్రరిస్టులు అటాక్ చేశారు. ప్లేయర్లు ఉన్న బస్సుపైనే కాల్పులు జరిపారు. ఆ ఒక్క ఇన్సిడెంట్‌తో పాకిస్తాన్ వెళ్లేందుకు ఏ ఒక్క జట్టూ ధైర్యం చేయలేదు. ఆ తరువాత.. ఒక విదేశీ జట్టు పాకిస్తాన్‌లో అడుగుపెట్టడానికి దశాబ్దం పట్టింది. అంటే.. పదేళ్లపాటు ఏ ఒక్క టీమ్ కూడా పాక్ వెళ్లలేదు. పాకిస్తాన్ నాట్ సేఫ్ అనే ముద్ర అంత గట్టిగా పడింది. పోనీ.. ఇప్పటికైనా పరిస్థితిలో మార్పు వచ్చిందా అంటే.. నో ఛేంజ్.

### ఫస్ట్ మ్యాచ్‌లో కనిపించని హడావిడి

ఈ క్రమంలోనే, ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19వ తేదీన మొదలైంది. ఫస్ట్ మ్యాచ్ పాకిస్తాన్ వర్సెస్ న్యూజిలాండ్. పైగా జరుగుతున్నది పాకిస్తాన్‌లో.. ఎలా ఉండాలి ఆ హడావుడి. కాని, ఫస్ట్ మ్యాచ్‌కు ఆ గ్రౌండ్ కూడా నిండలేదు. మ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్.. అంతా బాగానే ఉంది గానీ ‘వేర్ ఈజ్ ద క్రౌడ్’ అని ట్వీట్ చేశారు. అంత డల్‌గా జరిగింది ఫస్ట్ మ్యాచ్. పోనీ టికెట్ రేట్లు ఎక్కువా అంటే.. చీపెస్ట్ టికెట్ కాస్ట్ 3 డాలర్లు. కొన్ని దేశాల్లో ఇదే చీపెస్ట్ టికెట్ కాస్ట్ యావరేజ్‌న 17 డాలర్లు ఉంటుంది. అయినా సరే.. కొనడానికి ఎవరూ పోటీపడలేదు. ఇందుకు రెండు కారణాలు. ఒక కారణం.. పాకిస్తాన్ ప్రజల ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది కాబట్టి ఖర్చుకు వెనకాడారు. రెండో కారణం.. పాకిస్తాన్ సేఫ్ కంట్రీ కాదు కాబట్టి ఫారెనర్స్ కూడా పెద్దగా రాలేదు.

### ఆగని టెర్రరిస్ట్ దాడులు..

ఇదిలావుంటే, గత సంవత్సరం.. టెర్రరిస్ట్ దాడుల కారణంగా పాకిస్తాన్‌లో 1,600 మంది చనిపోయారు. వెరీ రీసెంట్.. బలూచిస్తాన్ సరిహద్దుల్లో ఓ బస్సును ఆపి, ఐడీలు చెక్ చేసి, అందులోని కొందరిని బయటకు లాక్కెళ్లి చంపేశారు. అంతెందుకు.. ఫిబ్రవరి 19న మ్యాచ్ జరిగే రోజు కూడా పాకిస్తాన్‌లో టెర్రరిస్ట్ అటాక్ జరిగింది. ఇమ్రాన్‌ఖాన్ తెలుసుగా.. పాక్ ఎక్స్-ప్రైమ్ మినిస్టర్. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ కూడా. ఛాంపియన్స్ ట్రోఫీని అడ్డుకుంటామని పిలుపునిచ్చారు.

### మూడు ప్రాంతాల్లో 20వేల మంది బలగాలు

మరోవైపు, పాకిస్తాన్ కూడా ఈ సిరీస్ కోసం ఎక్కువ రిస్క్ తీసుకోదలచుకోలేదు. అందుకే, కరాచీ, లాహోర్, రావల్పిండిలో మాత్రమే మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. ఈ మూడు ప్రాంతాల్లో ఏకంగా 20వేల మంది బలగాలను దింపింది. ఆర్మీ కూడా సెక్యూరిటీ ఇస్తోంది. ఏ ఒక్క ఇన్సిడెంట్ జరక్కుండా ఛాంపియన్స్ ట్రోఫీ ముగించడం పాకిస్తాన్‌కు అతిపెద్ద ఛాలెంజ్ ఇప్పుడు. ఆ సెక్యూరిటీ రీజన్స్ కారణంగానే.. టీమిండియా పాకిస్తాన్‌లో అడుగుపెట్టబోదు అని బీసీసీఐ తెగేసి చెప్పేసింది. దానివల్లే హైబ్రిడ్ పద్ధతిలో టీమిండియా మ్యాచ్‌లను మాత్రమే దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. సో.. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇస్తున్నాం అనే ఆనందమే తప్ప.. పాకిస్తాన్‌కు ఖర్చులకు కూడా డబ్బులు వచ్చేలా లేవు. ఇక ఆ విషయం పక్కన పెడితే.. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ ద్వారా బ్రాడ్‌కాస్టర్స్‌కు మాత్రం డబ్బులే డబ్బులు.

### 20 ఏళ్లలో ఆదాయం ఎంతో తెలుసా..?

చెబితే ఆశ్చర్యపోతారు.. భారత్, పాకిస్తాన్ మధ్య గత 20 ఏళ్లలో జరిగిన మ్యాచ్‌ల కారణంగా వచ్చిన ఆదాయం ఎంతో తెలుసా..? అక్షరాలా 10వేల కోట్ల రూపాయలు. కేవలం ఈ రెండు టీమ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ల వల్ల వచ్చిందే ఇదంతా. 2015 వరల్డ్‌కప్‌లో భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరిగింది. ఆ ఒక్క మ్యాచ్‌కు కేవలం ప్రకటనల ద్వారానే 110 కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చింది. అప్పుడున్న రేట్ల ప్రకారం.. 10 సెకన్ల యాడ్‌కు 25 లక్షల రూపాయలు వసూలు చేశారు. అదే హెచ్‌డీ ఛానెల్‌లో అయితే.. ప్రతి 10 సెకన్లకు 16 నుంచి 18 లక్షల రూపాయల టారిఫ్ విధించారు. 2023లో జరిగిన ఐసీసీ వరల్డ్ కప్ సిరీస్‌లో భారత్-పాక్ మ్యాచ్ కోసం 10 సెకన్లకు 35 లక్షల నుంచి 45 లక్షల వరకు వసూలు చేశారు. టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్‌కు ఒక్క సెకన్ యాడ్‌కు 4 లక్షల రూపాయల టారిఫ్ పెట్టారు. లాస్ట్ వరల్డ్ కప్‌లో.. ఒక్కో మ్యాచ్‌కు దాదాపు 6వేల సెకన్ల అడ్వర్టైజింగ్ ఇన్వెంటరీని పెట్టారు. అంటే.. 6వేల సెకన్లను అమ్మకానికి పెట్టారు. అందులో 85 శాతం స్లాట్స్‌ను మాత్రమే ముందుగా అమ్మారు. మిగతా 15 శాతం స్లాట్స్‌ను మ్యాచ్‌లో జరిగే ఉత్కంఠను బట్టి టారిఫ్‌లు పెంచి అమ్మారు.

### అమాంతం పెరిగిన యాడ్ రేట్స్

ఇక ప్రస్తుత రేట్ల విషయానికొస్తే.. యాడ్ రేట్స్ బాగా పెరిగిపోయాయి. ఒక్క సెకన్‌కు 5 లక్షలు ఛార్జ్ చేస్తున్నారు. యాడ్ మినిమం 10 సెకన్లైనా ఉంటుంది కాబట్టి.. ఒక్కో అడ్వర్టైజ్‌మెంట్‌కు 50 లక్షలు ఛార్జ్ చేస్తున్నారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి ఎటులేదన్నా 36వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇందులో భారత్‌తో జరిగే మ్యాచ్‌ల కారణంగానే ఎక్కువ రెవెన్యూ జనరేట్ కాబోతోంది. ఆమాటకొస్తే.. ప్రతి బ్రాడ్‌కాస్టర్‌కు భారీ ఆదాయం వచ్చేదే భారత్‌తో జరిగే మ్యాచ్‌లకు..!

ఉదాహరణకు.. క్రికెట్‌లో హయ్యెస్ట్ వ్యూయర్‌షిప్ వచ్చిన టాప్-10 మ్యాచ్‌లను తీసుకుందాం. 2011 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను ఏకంగా 55 కోట్ల 80 లక్షల మంది చూశారు. ఇదే ఇప్పటి వరకు ఉన్న రికార్డ్. అక్కడ భారతత్ వర్సెస్ శ్రీలంక మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది కాబట్టే ఇంత వ్యూయర్‌షిప్. ఆ తరువాత.. 49 కోట్ల 50 లక్షల మంది చూసిన మ్యాచ్ కూడా 2011 వరల్డ్‌కప్‌లోనే. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగిందా మ్యాచ్. 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఓ మ్యాచ్‌ను 40 కోట్ల మంది చూశారు. అది కూడా భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిందే..! ఇలా టాప్-10 లిస్ట్ తీస్తే.. ప్రతి మ్యాచ్ భారత్‌తో జరిగిందే. సో, భారత్‌తో మ్యాచ్ అంటే.. బ్రాడ్‌కాస్టర్స్‌కు పండుగే.. పండగ..!

డబ్బులు కేవలం వాళ్లకేనా.. మాకొద్దా అంటున్నారు బెట్టింగ్ బాబులు. ఆదివారం నాటి మ్యాచ్‌లో ఎవరు గెలుస్తారా అనే ఉత్కంఠ అందరిలో ఉంటే.. తమకెంత వస్తుందో అన్న టెన్షన్‌లో ఉన్నారు బెట్టింగ్‌రాయుళ్లు. అది పక్కనపెడితే.. ఇంతకీ మ్యాచ్‌లో ఎవరికి ఎడ్జ్ ఉండడబోతోంది? ఇప్పటి వరకు భారత్ , పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లలో ఎవరిది పైచేయి? రెండు జట్ల బలాబలాలేంటి? ఒకసారి పరిశీలిద్దాం..!

### బెట్టింగ్ మార్కెట్ వాల్యూ ఎంతో తెలుసా..?

భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న వారిలో బెట్టింగ్ మాఫియా కూడా ఒకటి. భారత్‌లో స్పోర్ట్స్ బెట్టింగ్ మార్కెట్ వాల్యూ ఎంతో తెలుసా..? అక్షరాల 56వేల కోట్ల రూపాయలు. ఇది కేవలం ఒక్క మన దేశంలో జరిగే బెట్టింగే. ప్రస్తుతం.. పాకిస్తాన్ ఆతిథ్యం వస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీతో 36వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. కానీ, బెట్టింగ్ వల్ల ఒక్క భారతదేశంలోనే ఏకంగా 56వేల కోట్ల అక్రమ లావాదేవీలు జరుగుతాయని అంచనా. ఇందులో క్రికెట్ వాటా దాదాపు 3వేల కోట్ల రూపాయలు ఉంటుందని భావిస్తున్నారు. ఇక.. భారత్, పాకిస్తాన్ మ్యాచ్ సమయంలో అయితే ఊహించలేనంత ఎక్కువ బెట్టింగ్ జరుగుతుంది. 2021లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ జరిగిన సందర్భంగా.. దేశవ్యాప్తంగా సుమారు వెయ్యి కోట్ల రూపాయల వరకు బెట్టింగ్ జరిగినట్లు తెలుస్తోంది. మరి ఈసారి ఎంత బెట్టింగ్ జరుగుతుందో చూడాలి..! కాని, ఈ బెట్టింగ్‌తో మాఫియా లాభపడడమే తప్ప.. సామాన్యులకు మిగులుతున్నది చిప్పే..!

### ఇంతకీ సండే మ్యాచ్‌లో ఎవరికి ఎడ్జ్..?

సరే.. ఇంతకీ సండే మ్యాచ్‌లో ఎవరికి ఎడ్జ్ ఉంటుంది? ఓసారి డేటా చూద్దాం. 2008 నుంచి భారత్-పాక్ మధ్య ఒక్క సిరీస్ కూడా జరగలేదు. ఇలాంటి ఐసీసీ టోర్నీల్లోనే ఎదురుపడుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీనే తీసుకుంటే.. ఇప్పటి వరకు ఈ దాయాదుల మధ్య ఐదు మ్యాచ్‌లు జరిగాయి. 2004, 2009, 2013, 2017లో రెండుసార్లు ఈ జట్లు ఎదురుపడ్డాయి. వాటిలో 3 మ్యాచ్‌లు పాకిస్తాన్ గెలిస్తే.. టీమిండియా 2 మ్యాచ్‌లు గెలిచింది. ఈసారి గెలిచి.. లెక్క సరిచేయాలనేకుంటోంది భారత్.సరే.. ఇంతకీ దుబాయ్ పిచ్‌పై ఎవరి ట్రాక్ రికార్డ్ ఎలా ఉంది? యూఏఈలో భారత్-పాకిస్తాన్ జట్లు 28 వన్డే మ్యాచ్‌లలో తలపడ్డాయి. వాటిలో పాకిస్తాన్ 19 మ్యాచ్‌లలో గెలిస్తే.. భారత్ కేవలం 9 మ్యాచ్‌లలో మాత్రమే గెలిచింది. అంటే.. దుబాయ్ గ్రౌండ్‌లో భారత్‌పై డామినేషన్ పాకిస్తాన్‌దే. కాని, దుబాయ్ వేదికగా 2018లో ఆసియా కప్ జరిగింది. ఆ సిరీస్‌లో రెండుసార్లు భారత్-పాకిస్తాన్ ఢీకొడితే.. రెండుసార్లూ టీమిండియానే గెలిచింది.మరి.. భారత్-పాకిస్తాన్ తలపడిన మొత్తం వన్డే మ్యాచ్‌లలో ఎవరిది పైచేయి? 1978లో భారత్ -పాకిస్తాన్ మధ్య ఫస్ట్ వన్డే జరిగింది. ఇప్పటి వరకు ఈ రెండు జట్లు 135 సార్లు ఢీకొట్టాయి. ఈ హెడ్ టు హెడ్ మ్యాచ్‌లలో సైతం పాకిస్తాన్‌దే పైచేయి. 135 మ్యాచ్‌లలో పాకిస్తాన్ 73 గెలిస్తే.. భారత్ 57 గెలిచింది. ఇక ఈ రెండు జట్ల మధ్య 59 టెస్ట్ మ్యాచ్‌లు జరిగితే.. పాకిస్తాన్ 12 గెలిస్తే, భారత్ 9 మ్యాచ్‌లు గెలిచింది. ఒక్క టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో మాత్రమే పాకిస్తాన్‌పై బెటర్ ట్రాక్ రికార్డ్ ఉంది. ఈ రెండు టీమ్‌ల మధ్య 13 మ్యాచ్‌లు జరిగితే.. భారత్ 9 గెలిచింది, పాకిస్తాన్ మూడు మ్యాచ్‌లలో గెలిచింది. అలాగని ఈ డేటా చూసి నిరాశపడిపోనక్కర్లేదు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన చివరి 10 మ్యాచ్‌లలో భారత్‌దే అప్పర్ హ్యాండ్. లాస్ట్ 10 మ్యాచెస్‌లో 7 టీమిండియా గెలిస్తే.. రెండు పాకిస్తాన్ గెలిచింది.చివరి పది మ్యాచ్‌లను చూస్తే ట్రాక్ రికార్డ్ మనకే బెటర్‌గా ఉంది. మరి.. సండే మ్యాచ్ ఎలా ఉండబోతోంది? ఎవరి బలాలు ఎలా ఉన్నాయి? దుబాయ్ పిచ్ కాస్త స్లోట్రాక్‌లో ఉంటుందని చెబుతున్నారు. అంటే.. బ్యాటింగ్ అంత ఈజీ కాదు. దుబాయ్ పిచ్ బౌలర్స్‌కే అనుకూలంగా ఉండబోతోంది. కొత్త బంతితో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలించొచ్చు. ఆరంభంలోనే స్పిన్నర్లకు పిచ్ అనుకూలిస్తుంది. మ్యాచ్ సాగుతున్న కొద్దీ స్పిన్నర్స్‌పై భారం పడొచ్చు. హ్యాపీ మ్యాటర్ ఏంటంటే.. వర్షం పడే అవకాశం అయితే లేదు. 23 డిగ్రీల సెల్సియస్ నుంచి గరిష్టంగా 32 డిగ్రీల టెంపరేచర్ ఉంటుంది. సాయంత్రం వేళ కాస్త మంచు కురిసే అవకాశం ఉంది. ఎలాగూ పిచ్ బౌలర్లకే అనుకూలిస్తుంది కాబట్టి.. మహ్మద్ షమి, హర్షిత్ రాణా సిచ్యుయేషన్స్‌ని క్యాచ్ చేస్తే త్వరగానే వికెట్లు తీయొచ్చు. అటు బౌలింగ్ పరంగా పాకిస్తాన్ కూడా బలంగానే ఉంది. నసీమ్ షా, షాహిన్ షా, రౌస్ ప్రభావం చూపించొచ్చు. ఎటొచ్చీ.. పాకిస్తాన్‌కు లేనిది స్పిన్నర్స్ బలమే. భారత్‌కు ఆ లోటు లేదు. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తితో స్పిన్ యూనిట్ చాలా బలంగా ఉంది. పాకిస్తాన్ మాత్రం అబ్రార్ అహ్మద్, ఖుష్‌దిల్ షాపైనే ఆధారపడాల్సి ఉంటుంది.

ఫైనల్‌గా.. ఒక్కసారి మ్యాచ్ స్టార్ట్ అయ్యాక.. గతంలో ఎవరెన్ని గెలిచారన్నది అసలు లెక్కలోకే రాదు. ఇప్పుడెలా ఆడుతున్నాం అన్నదే లెక్క. పరిస్థితులకు తగ్గట్టుగా వ్యూహాలను మార్చుకునే వారే విన్నర్. అందులోనూ.. పాకిస్తాన్‌తో మ్యాచ్ అంటే భారత్ ఎప్పుడూ రెడీగానే ఉంటుంది. పాకిస్తాన్ టీమ్ ట్రాక్‌లో లేదన్న విషయాన్ని ఆ దేశపు ఆటగాళ్లే పదేపదే గుర్తు చేస్తున్నారు. అందులోనూ.. మొదటి మ్యాచ్ ఓడిపోయిన బాధలో, రెండో మ్యాచ్‌పై బెంగపెట్టుకున్నారు. ఆదివారం మ్యాచ్‌లో అటు ఇటు అయితే.. పాకిస్తాన్‌కు ఛాన్సెస్ తగ్గినట్టే. ఎటు తిరిగి భారత్‌కే ఎడ్జ్, అడ్వాంటేజ్ కనిపిస్తోంది. సో, ఆల్ ది బెస్ట్ ఫర్ టీమిండియా..!

భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే ఉత్కంఠభరిత మ్యాచ్ కోసం ఎదురుచూపులు ముగియబోతున్నాయి. ఫిబ్రవరి 23న దుబాయ్ మైదానంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ రెండు జట్లు తలపడతాయి. రోహిత్-విరాట్ లేదా శుభ్‌మన్ బ్యాట్‌లు పాకిస్థాన్‌పై కాల్పులమోత మెగించేందుకు సిద్ధమవుతుండగా, మరోవైపు షమీ-రాణా, జడేజా- అక్సర్ తమ బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించేందుకు ఎదురుచూస్తున్నారు. అయితే, టీం ఇండియాలోని ప్రతి ఆటగాడు పాకిస్థాన్‌పై ఏం చేస్తాడో కాలమే చెబుతుంది. కానీ, దానికి ముందు టీం ఇండియా ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలెవన్‌పైనా ఆసక్తి నెలకొంది. బిగ్ మ్యాచ్ కోసం భారత ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందో ఓసారి చూద్దాం..

రోహిత్-గిల్ ఓపెనింగ్, కోహ్లీ 3వ స్థానంలో..

కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారు. బంగ్లాదేశ్‌పై గిల్ అజేయ సెంచరీ సాధించగా, రోహిత్ 41 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. పాకిస్తాన్‌పై అద్భుతమైన గణాంకాలు ఉన్న విరాట్ కోహ్లీ మూడో స్థానంలో నిలిచి జట్టులో చోటు దక్కించుకోవడం ఖాయం. శ్రేయాస్ అయ్యర్ నాలుగో స్థానంలో కనిపిస్తాడు.

మిడిల్ ఆర్డర్‌లో అద్భుతాలు..

అక్షర్ పటేల్ బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అప్పర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. అతను పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదవ స్థానంలో కూడా బ్యాటింగ్ చేయగలడు. ఆ తర్వాత, వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్, ఆ తర్వాత హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా కనిపిస్తారు. జడేజా, అక్షర్, హార్దిక్ లు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ అద్భుతాలు చేయగలరు. ఎందుకంటే, ముగ్గురు ఆటగాళు ఆల్ రౌండర్ పాత్రలో కనిపిస్తారు.

బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్షిత్ రాణా, మహ్మద్ షమీ అద్భుతంగా బౌలింగ్ చేశారు. షమీ ఐదు వికెట్లు పడగొట్టగా, రాణా మూడు వికెట్లు పడగొట్టాడు. ఇటువంటి పరిస్థితిలో, మరోసారి పాకిస్థాన్‌పై ఫాస్ట్ బౌలింగ్ బాధ్యత వీరిద్దరి భుజాలపై పడుతుంది. కుల్దీప్ యాదవ్ ఆడటం కూడా ఖాయం. బంగ్లాదేశ్‌పై ఒక్క వికెట్ కూడా తీయకపోయినా, కుల్దీప్ కేవలం 4.30 ఎకానమీ రేటుతో పరుగులు ఇచ్చాడు.

పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు ప్రాబుల్ ప్లేయింగ్ ఎలెవన్..

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్-కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ.

# రక్తం పీల్చేసే.. తలసేమియా!

**ఏంటీ తలసేమియా?**
ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

**రక్తం..**
**శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయి లో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.**

**ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.**
**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**
హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.


**లక్షణాలు**
-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.
-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.
-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.
-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.
-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.
-శారీరక ఎదుగుదల కనిపించదు.
-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.
-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.
-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.
-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

నిర్ధారణ ఎలా?
తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫొరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.


**ఎలా వస్తుంది?**
ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

**జాగ్రత్తలు ఏంటి?**
-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.
-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.
-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.
-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.
-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్పరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.
-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.
-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.
-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

**చికిత్స ఏంటి?**
తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.







# ఒత్తిడిని జయించండి.. ప్రాణాలు నిలుపుకోండి!

మార్కులు తక్కువొచ్చాయని ఒకరు, ఫెయిల్ అయ్యామని మరొకరు. మనస్థాపంతో పరీక్షా ఫలితాలను ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు విద్యార్థులు. ఇది ఎవరికి నష్టం? పిల్లలకు కావాల్సింది మేధస్సా? మార్కులా? ఒత్తిడిని జయించి ప్రాణాలు నిలుపుకోవాల్సిన బాధ్యత మాత్రం అందరిదీ. మేడ్చల్లో నవ్యశ్రీ.. మారేడ్‌పల్లిలో లాస్య.. వరంగల్‌లో భానుకిరణ్.. బోధన్‌లో వెన్నెల ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరి చావులకు ఒకే కారణం కావడం బాధాకరం. పరీక్షల్లో మార్కులు తక్కువొచ్చినంత మాత్రాన.. ఫెయిల్ అయినంత మాత్రాన ప్రాణాలు తీసుకుంటే ప్రయోజనం ఏంటి? చావే పరిష్కారమా? పిల్లల చావును ప్రేరేపిస్తున్న ఒత్తిడికి కారణం పేరెంట్సా? విద్యాసంస్థలా? పిల్లలా? తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవేళ పరీక్ష ఫెయిలయ్యారే అనుకోండి. ఇంకో అవకాశం లేదా? ఇక్కడితోనే అయిపోదు కదా? తమ పిల్లలకు మంచి జీవితం ఇవ్వాలని ఆశించేది తల్లిదండ్రులే. బుడిబుడి అడుగుల నుంచి కంటికి రెప్పలా చూసుకుంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది తల్లిదండ్రులే. పిల్లలకు చిన్న దెబ్బ తగిలినా తమకే తగిలినట్టు విలవిల్లాడేది తల్లిదండ్రులే. మరి పిల్లలు చేస్తున్నది ఏంటి? ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే కన్నవారిని శోకసంద్రంలో ముంచేసి ప్రాణాలు తీసుకుంటున్నారు. జీవితంలో సాధించాలన్న కసి ఉండాలే తప్ప.. ఓ పరీక్షలో తప్పానని, మార్కులు (90% మార్కులు దాటినా కాని) తక్కువగా వచ్చాయని ప్రాణాలు తీసుకోవడం సబబేనా? తల్లిదండ్రులు కూడా వారిపై మార్కుల ఒత్తిళ్లు తేవడం సమంజసమేనా? దీనికి ఎవరు బాధ్యులు? విద్యాసంస్థలేమో పిల్లలను నంబర్1 చేయడమే మా లక్ష్యం అంటారు.తల్లిదండ్రులు తమ పిల్లలపట్ల స్నేహభావంతో ఉండాలి. పరుష పదజాలంతో దూషించకూడదు. పిల్లల స్నేహాలు, విద్యాలయాలలో వారి ప్రవర్తన, చదువు తీరునూ పరిశీలిస్తుండాలి. చదువు తమ వంశ ప్రతిష్ఠ అంటూ గర్వాలకు పోకుండా పిల్లల పట్ల సానుకూలంగా ఉండాలి. మార్కులే ధ్యేయంగా పెంచకూడదు. 90% మార్కులు వచ్చిన వారు ఎంత ప్రతిభావంతులో 40% మార్కులు వచ్చిన వారు కూడా అంతే ప్రతిభావంతులనే చిన్న విషయాన్ని పిల్లలకు అర్థం చేయించాలి. ఒకసారి పరీక్షలో తప్పితేనే జీవితం నష్టం పోదనే భరోసా ఇవ్వాలి. మళ్లీ చదివి పాస్ కావచ్చనే ధైర్యం ఇవ్వాలి. విద్యార్థులు ప్రతి విషయానికి క్షణికావేశానికి లోనుకాకూడదు.మీ సమస్యను స్నేహితులు, తల్లిదండ్రులు, సన్నిహితంగా ఉండే ఉపాధ్యాయులతో చర్చించాలి. ఏ విషయమైనా తల్లిదండ్రులతో చర్చించాలి. విద్యార్థులకు మార్కులు కాదు.. విజ్ఞానం ముఖ్యమనే విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలి. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకూడదు. విద్యార్థుల ప్రతిభకు మా ర్కులు కొలమానం కానే కాదు. కాబట్టి ఒత్తిడిని జయించి.. ప్రాణాలు నిలుపుకోండి!



# శీతల పానీయాలతో సంతానలేమి

ఎండాకాలం కదా.. దాహానికి తట్టుకోలేక చల్లని పదార్థాలు తీసుకుంటాం. అందులోనూ.. శీతల పానీయాలు (కూల్‌డ్రింక్స్) మరీ ఎక్కువ. కానీ.. అది ప్రమాదం అని గ్రహించాలి. వీటిద్వారా ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి!తాగితే? : మనం తీసుకునే ఆహారం ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందనే విషయం అందరికీ తెలిసిందే కదా? అలాగే తాగేవి ఆరోగ్యంతో పాటు గర్భధారణపై తీవ్ర ప్రభావం చూపుతాయనేది గ్రహించాలి. సోడాలు, ఇతర శీతల పానీయాలు తాగితే స్త్రీ పురుషులు ఇద్దరిలోనూ సంతానోత్పత్తి సమస్యలు ఎదురవుతాయి. తెలియకముందు తాగితే ఏం చేస్తాం? కానీ.. సమస్య తీవ్రతేంటో తెలిసిన తర్వాత కూడా శీతల పానీయాలను ఆస్వాదించడం.. వాటి ద్వారా కలిగే క్షణపాటు ఆనందాన్ని అద్భుతమనుకోవడం తప్పు.

ఆస్పర్‌టేమ్ అపాయం: శీతల పానీయాల్లో తీపి కోసం ఆస్పర్‌టేమ్ అనే కృత్రిమ పదార్థాన్ని కలుపుతారు. ఇది ఎండ్రోక్రైన్ గ్రంథులపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి స్త్రీలలో సంతానోత్పత్తి సమస్యలు కలుగుతాయి. శీతల పానీయాలు ఎక్కువగా సేవించడం వల్ల అండాశయ సమస్యలు, బహిష్టు పూర్వ సమస్యలు ఏర్పడుతాయి. ఇటీవల గర్భస్రావాలు, శిశు వైకల్య సమస్యలు ఎక్కువవుతున్నాయి.

ఏముంటాయి? : ఆస్పర్‌టేమ్‌లో ఫినైలలానిన్, ఆస్ప్రెక్టిక్ యాసిడ్ అనే రెండు అమైనో ఆమ్లాలు ఉంటాయి. వీటిని ఇతర అమైనో ఆమ్లాలలో కలిపి తీసుకుంటే ఎలాంటి హానీ ఉండదు. కానీ వేటిలో కలపకుండా తాగితేనే శరీరంలోని కణాలు చనిపోయే ప్రమాదం ఉంది. మరీ ఎక్కువగా వీటిని తాగితే మగవారిలో వీర్యం.. ఆడవారిలో అండం కణాలు 90% చనిపోయే ప్రమాదం ఉంది.

మోతాదుకు మించి తాగితే? : అతిగా శీతల పానీయాలు తాగటం వల్ల రోగ నిరోధకశక్తి క్షీణిస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, అధిక బరువు సమస్యలూ ఏర్పడతాయి. గర్భస్రావం, గర్భధారణ సరిగా లేకపోవడం జరుగుతాయి. ఎక్కువగా శీతల పానీయాలు తాగే పురుషులలో నాలుగింతలు వీర్యకణాల కౌంట్, చలనం, ఏకాగ్రత తగ్గే అవకాశం ఉన్నది. సోడాలో ఎక్కువ ఆమ్లాలు ఉంటాయి. వాటివల్ల శరీరంలోని పీహెచ్ శాతం మారిపోతుంది. తద్వారా వీర్యకణాలు ఆకారం మారడం, నాణ్యత లోపించడం, లేదా చనిపోవడం జరగవచ్చు. ఇంకా బిస్ ఫినాల్- ఎ కెమికల్ వల్ల పురుషుల వీర్య ద్రవం నాణ్యత క్షీణిస్తుంది. మూడూ కలిస్తే ముప్పు: చాలావరకు శీతల పానీయాలలో కెఫెన్ కలుస్తుంది. ఫ్రక్టోస్ కూడా ఉంటుంది. వీటివల్ల అండాశయ సమస్యలు.. సంతానోత్పత్తి సమస్యలు స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తాయి. కెఫెన్ వల్ల రక్త నాళాలు ముడుచుకుపోతాయి. తద్వారా గర్భసంచిలోకి రక్తప్రసరణ తగ్గిపోతుంది. రుతుక్రమం తగ్గిపోతుంది. కెఫెన్, ఆస్పర్‌టేమ్, ఫ్రక్టోస్ కలిపి సేవించడం వల్ల సెక్స్ హార్మోన్లు, వాటి గ్రాహకాలపై ప్రభావం పడుతుంది. తద్వారా వంధ్యత్వం ఏర్పడుతుంది. గర్భం దాల్చాలనుకునేవారు ఎరేటేడ్ పానీయాలు మానేయాలి. అలా చేస్తేనే సంతానోత్పత్తిపై ప్రభావం ఉండదు.కూల్‌డ్రింక్స్ తాగకుండా సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పరిరక్షించుకోండి!



